

PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక

# ప్రజాసీమ

జాతీయ తెలుగుదినపత్రిక



ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 07 | బుధవారం 08, ఏప్రిల్ 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari

## రూ. 39,436 కోట్లతో విలువైన

# 31 ప్రాజెక్టులు



▸▸ చంద్రబాబు అధ్యక్షతన ఎస్ఐపీబీ ఆమోదం

అమరావతి, ఏప్రిల్ 7 : సీఎం చంద్రబాబు అధ్యక్షతన 16వ పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు ఎస్ఐపీబీ సమావేశం జరిగింది. రూ.39,436 కోట్ల విలువైన 31 ప్రాజెక్టులకు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టుల ద్వారా ప్రత్యక్షంగా 1,11,278 మందికి ఉద్యోగ అవకాశాలు రానున్నాయి. అమరావతి క్వాంటం వ్యాలీలో 3 సంస్థల ఏర్పాటుకు ప్రోత్సాహక బోర్డు

2లో

కోమాలో ఇరాన్ సుప్రీం

# లీడర్ ఖమేనీ

### కోడై కూస్తున్న అంతర్ఆజయాయ మీడియా



టెహ్రాన్,ఏప్రిల్7 : ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేనీ చాలా రోజుల నుంచి కోమాలో ఉన్నారన్న వార్త ఇప్పుడు ప్రపంచమంతా దావానలంలా వ్యాపిస్తోంది. ప్రస్తుతం ఖోమ్ నగరంలో చికిత్స పొందుతున్నారని కోడై కూస్తోంది. ఇరాన్ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలలో మొజ్తాబా ప్రమేయం ఏమీ లేదని అంతర్జాతీయ మీడియా అంటోంది. మొజ్తాబా ప్రస్తుతం అపస్మారక స్థితిలో ఉన్నట్టు అమెరికా- ఇజ్రాయెల్ దేశాల నిఘా సంస్థలకు తెలుసని అంతర్జాతీయ మీడియా పేర్కొంది. మొజ్తాబా తీవ్ర అనారోగ్యంతో ఉన్నందువల్ల నిర్ణయాలు తీసుకోలేని స్థితిలో ఉన్నారని తెలిపింది అమెరికా-ఇజ్రాయెల్ దాడిలో ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతొల్లా అలీ ఖమేనీ ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. దీంతో ఆయన కుమారడు మొజ్తాబా

2లో

శబరిమలలో మహిళల

# ప్రవేశంపై నిషేధం

- 9మంది జడ్జిల సుప్రీం విస్తృత ధర్మాసనం విచారణ
- ప్రాచీన ఆచారాలు కేవలం మత విశ్వాసాలకు సంబంధించినవే
- ఇందులో మహిళల పట్ల వివక్ష లేదని కేంద్రం వాదన



న్యూఢిల్లీ, ఏప్రిల్ 7 : ప్రాచీనకాలం నుంచి కొనసాగుతోన్న సంప్రదాయాలకు అనుగుణంగానే శబరిమల ఆలయంలో మహిళళకు ప్రవేశ నిషేధం విధించారు కానీ.. దీనికి సంబంధించి వివక్ష ఏమీ లేదని కేంద్రం సుప్రీంకోర్టుకు తెలిపింది. మహిళల ప్రవేశాన్ని అనుమతించడమనేది ఆరాధనా స్వరూపాన్నే మార్చివేస్తుంది. ఆలయ సంప్రదాయాలకు అనుగుణంగా శతాబ్దాలుగా భక్తులు స్వామిని పూజిస్తున్నారని కేంద్రం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వెల్లడించారు. శబరిమల

2లో

# రేవంత్ సవాల్‌ను తిప్పికొట్టిన పినరయ్

- తెలంగాణలో మా పార్టీ వారు చూసుకుంటారని ఎద్దేవా



తిరువనంతపురం, ఏప్రిల్ 7 : తనతో చర్చకు రావాలన్న సీఎం రేవంత్‌రెడ్డి సవాల్‌పై కేరళం ముఖ్యమంత్రి పినరయి విజయన్ తిప్పికొట్టారు. ఆయనతో చర్చకు దిగే ఉద్దేశం తనకు లేదన్నారు. రేవంత్‌తో చర్చకు దిగేందుకు తెలంగాణలో పార్టీలు ఉన్నాయని, ఆయన ప్రభుత్వ పనితీరుపై అక్కడి ప్రజలే తీర్పునివ్వాలని వ్యాఖ్యానించారు. తమ పార్టీ నేతలు అక్కడ రేవంత్ వ్యవహారంపై మాట్లాడుతారని అన్నారు. నీతి ఆయోగ్ 2023-24 సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సూచీలో కేరళ తొలి స్థానంలో ఉందని పినరయి విజయన్ అంటున్నారని, ఇది కేరళలో ఏడు దశాబ్దాల ప్రభుత్వాలన్నింటి కృషి అని సోమవారం సీఎం రేవంత్ పేర్కొన్న సంగతి తెలిసిందే. అందులో కాంగ్రెస్ నేతృత్వంలోని యుడీఎఫ్ కూడా ఉందని గుర్తించాలన్నారు. అందరి కష్టాన్నీ సొంత ఖాతాలో వేసుకోవడం సరికాదని హితవు పలికారు. ఈ

2లో


# బెంగాల్‌పై కన్నేస్తే..పాక్ ముక్కలే

- పాక్ రక్షణ మంత్రి ఖవాజా వ్యాఖ్యలకు కౌంటర్
- రెచ్చగొట్టే ప్రకటనలై మండిపడ్డ రాజ్‌నాథ్ సింగ్



న్యూఢిల్లీ, ఏప్రిల్ 7 : పాకిస్థాన్‌కు రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్ట్రాంరగ్ వార్నింగ్ ఇచ్చారు. బెంగాల్‌పై కన్నేస్తే ఈసారి పాక్ ఎన్ని ముక్కలవుతుందో ఆ దేవుడికే తెలియాలంటూ హెచ్చరికలు చేశారు. భవిష్యత్తులో భారత్ ఏమైనా దాడులకు పాల్పడితే.. కోల్‌కతానూ లక్ష్యంగా చేసుకుంటామని పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ ఇటీవల కవ్వింపులకు పాల్పడ్డారు. కోల్‌కతాపై దాడి చేస్తామన్న

2లో



# కల్పక్కంలో ప్రోటోటైప్ ఫాస్ట్ బ్రీడర్ రియాక్టర్

- అణుశక్తి ప్రయాణంలో కీలక ముందడుగు
- ఎక్స్ వేదికగా సిఎం చంద్రబాబు అభినందనలు

అమరావతి, ఏప్రిల్ 7: దేశ అణుశక్తి ప్రయాణంలో కీలక ముందడుగు పడటం గర్వకారణమని ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. స్వదేశీ ప్రోటోటైప్ ఫాస్ట్ బ్రీడర్ రియాక్టర్ క్రిటికాలిటీని సాధించిం దన్నారు. దేశ అణు కార్యక్రమం లో రెండోదశకుముఖ్యమైన మైలు రాయి సాధించామని తెలిపారు.

# ఐదు రాష్ట్రాల్లో ఎగ్జిట్ పోల్స్ నిషేధం

- 9వ తేదీ నుంచి 29 వరకు అమలు
- కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటన విడుదల

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7 : ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఎగ్జిట్ పోల్స్‌పై ఎన్నికల కమిషన్ నిషేధం విధించింది. ఏప్రిల్ 9వ తేదీ ఉదయం 7.00 గంటల నుండి ఏప్రిల్ 29వ తేదీ సాయంత్రం 6.30గంటల వరకు ఎగ్జిట్ పోల్స్ సర్వే నిర్వహించడం, వాటి ఫలితాలను వెల్లడించకూడదని ఎన్నికల కమిషన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ నిర్దిష్ట సమయంలో ఎగ్జిట్ పోల్స్ నిర్వహించడం లేదా వెల్లడించడం ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951లోని సెక్షన్ 126ఎను ఉల్లంఘించడమేనని హెచ్చరించింది. ఉల్లంఘించిన వారికి రెండేళ్ల కఠిన కారాగారశిక్ష లేదా జరిమానా , లేదా రెండూ అమలు చేయవచ్చని ఆ ప్రకటనలో తెలిపింది.

# రుషికొండ భవనాల వినియోగం

### ఆదయ వనరుగా మార్చుకోవాలని నిర్ణయం



అమరావతి, ఏప్రిల్ 7: విశాఖ రుషికొండ భవనాల వినియోగంపై ఏర్పాటైన కేబినెట్ సబ్ కమిటీ తమ అధ్యయన తుది నివేదికను సిద్ధం చేసింది. సచివాలయంలోని మంత్రి కందుల దుర్గేశ్ కార్యాలయంలో సబ్ కమిటీ ఐదోసారి భేటీ అయ్యింది. మంత్రులు పయ్యావుల కేశవ్, డోలా బాలవీరాంజనేయస్వామి వర్చువల్‌గా హాజరయ్యారు. గత నాలుగు భేటీల్లో తీసుకున్న నిర్ణయాలపై చర్చించిన మంత్రులు.. పరిగణనలోకి తీసుకోవాల్సిన అంశాలపై తుది నివేదిక సిద్ధం చేశారు. రుషికొండ ప్యాలెస్‌ను ప్రజల సందర్శనకు అనుమతించడంతోపాటు ప్రభుత్వానికి ఆదాయ వనరుగా మార్చే దిశగా చర్చలు జరిగాయి. ఈ భవనాల నిర్వహణకు తాజ్, అట్మాస్ఫియర్ కోర్, లీలా, ఫెమా వంటి అంతర్జాతీయ హోటల్ గ్రూపులు ఆసక్తి చూపుతున్న దృష్ట్యా.. వాటికి అవకాశం కల్పించే అంశంపై కమిటీ చర్చించింది. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు, రాష్ట్ర కేబినెట్‌లో చర్చించి, తుది నిర్ణయం తీసుకుంటామని మంత్రి దుర్గేశ్ తెలిపారు.

# సంపాదకీయం

## రాజకీయం కోసం అభివృద్ధికి మోకాలడ్డరాదు !

రాజకీయాలు వేరు..అభివృద్ధి వేరు. ఈ రెంటిని కలగలిపి చూస్తే..అభివృద్ధి వెనక్కి పోతుంది. తెలంగాణలో మూసీ ప్రక్షాళన విషయంలో ఇదే జరుగుతోంది. ఎపిలో అమరావతి విషయంలనూ ఇదే కనిపిస్తోంది. తెలంగాణలో మూసీ ప్రక్షాళన చేస్తామని సిఎం రేవంత్ రెడ్డి పట్టుదలతో ఉన్నారు. ఇప్పుడు చూపిన నమూనా ప్రకారం ముందుకు వెళితే మంచిదే. అదేవిధంగా నిర్వాసితులకు ఉత్తమ ప్యాకేజీ, వారు ఆనందపడిపోయేలా ఉండాలి. ఇల్లుకు ఇల్లు, జాగాకు జగా అందాలి. మూసీని ప్రక్షాళన చేయడంలో ఎవ్వరికీ అభ్యంతరం ఉండదు. అలాగే మురుగనీటిని ఎలా, ఎక్కడికి తరలిస్తారన్నది కూడా పెద్ద సమస్య. హైదరాబాద్ మురుగునీటిని ఇంతకాలం మూసీలో పారబోస్తున్నారు. దానికి ప్రత్యామ్నాయం చూపాలి. ఇకపోతేమూసీ ప్రక్షాళనను వ్యతిరేకిస్తున్న బిఆర్ఎస్, బిజెపిలు ప్రత్యామ్నాయాలు చూపడం లేదు. ఇలా చేద్దామని సలహాలు ఇవ్వడం లేదు. ఎందుకంటే ఇది రాజకీయం. రాజకీయాన్ని అభివృద్ధితో ముడిపెట్టడం వల్లనే మూసీ ప్రక్షాళనను ఈ రెండు పార్టీలు వ్యతిరేకిస్తున్నాయి. పదేళ్లు పాలించిన బిఆర్ఎస్ తెలంగాణ అడుక్తికునేలా చేసింది. ఇలాంటి రాజకీయాల వల్లనే తెలంగాణ మరింత వెనకబాటుకు గురవుతుంది. ఇకపోతే అమరావతి విషయంలో జగన్, ఆయన అనుచరగణం చేస్తున్న విమర్శలు, రాజకీయాలు చూస్తుంటే..ఇలాంటి నాయకులు ఉన్నందుకు సిగ్గుపడాలి. అమరావతి రాజధాని నిర్మాణం అవసరం. కానీ అసలు రాజధానే అవసరం లేదంటున్న వారు రాజకీయాల్లో ఉండడానికి లేదు. 2019 ఎన్నికల్లో 151 సీట్ల భారీ మెజారిటీని జగన్ మోహన్ రెడ్డికి కట్టబెడితే చేసిందేమిటి. ఆనాడు మావిగన్ ఆలోచన ఎందుకు రాలేదు. ఆనాడు మడు రాజధానులంటూ ఎందుకు ఊరేగారు. రాజధాని అవసరం లేదన్న వారు ఐదేళ్లు కాలయాపన చేశారు. అప్పటి నుంచి జగన్ రాజకీయ నిజస్వరూపం వెల్లడవుతూ వచ్చింది. ప్రజలకు ఆయన ఏమిటో బోధ పడింది. కక్షలు, కార్పణ్యాలు, అసూయా ద్వేషాలతో ఐదేళ్లపాటు సాగించిన పాలనతో ప్రజలకు చైతన్యం వచ్చి ఉండాలి. ఎందుకంటే ఇలాంటి నేతను మోసినందుకు సిగ్గుపడాలి. రాజకీయాల్లో వైఫల్యాలను గుణపాఠాలుగా మలచుకొని ముందుకు సాగాలి. కానీ ఇక్కడ బిఆర్ఎస్, అక్కడ జగన్ పార్టీకి ఇవేవీ కానరావడం లేదు. ఇప్పటికీ ఈ రెండు పార్టీల నేతలకు జ్ఞానోదయం కావడం లేదు. వారికి కావలసిం దల్లా అధికార పీటం తప్ప, అభివృద్ధి కాదు. భజనపరులు చుట్టూ ఉంటే అధికారంలో ఉన్నప్పుడు ప్రజా వ్యతిరేకత కనిపించదు. ప్రజలకు డబ్బు పంచితే గంపగుత్తగా ఓట్లు పడతాయని లెక్కలు వేసుకున్న నేటి విపక్ష నేతలు ఆనాడు మళ్లీ తమదే అధికారం అని ఢంకా బజాయించారు. అందుకే అధికారంలో ఉన్నప్పుడు ఒళ్లు దగ్గర పెట్టుకుని పాలన చేయాలి. ఇప్పుడు రేవంత్ రెడ్డి అయినా అదే చేయాలి. ఎందుకంటే భూకబ్జాలపై వస్తున్న ఆరోపణలపై మేల్కోవాలి. వెంటనే ఖండించాలి. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఆయన తనయుడిపై విపరీతమైనా ఆరోపణలు ఉన్నాయి. వీటిని ఖండించకపోవడంతో అనుమానాలు మరింతగా బలపడుతున్నాయి. రేవంత్ ఇలాంటి విషయాలపై ఖచ్చితంగా లేకుంటే వచ్చే ఎన్నికల్లో ఆయన కూడా మూసీలో కొట్టుకు పోవడం ఖాయం. నిర్మాణాత్మక పనులు ఇంకా రేవంత్ మొదలు పెట్ట లేదు. ఎంతసేపు రేషన్ కార్డులు, సన్నబియ్యం, చీరలు, ఫ్రీ బస్సు వంటివే కనిపిస్తున్నాయి. ఇవేవీ అభివృద్ధి కాదని గుర్తించాలి. ఇకపోతే ఆనాడు వైనాట్ 175 అన్న జగన్ ఇప్పుడు మళ్లీ మనదే అధికారం అంటున్నారు. తెలంగాణలో కెటిఆర్ కూడా అదే మాట్లాడుతున్నారు. ఎపిలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తికావస్తోంది. ఇంకేముందీ ప్రజల్లో కూటమి ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందని, ఇక ఉన్నది రెండేళ్ల కాలమని, చివరి సంవత్సరం అంతా ఎన్నికలకే పోతుందని, తన పాదయాత్ర కూడా ఉంటుందని జగన్ నమ్మబలుతుకున్నారు. అధికారంలో ఉన్నప్పుడు చేసిన అరాచకాలను ప్రజలు మరచిపోరని ఏ పార్టీ అయినా గుర్తించాలి. అధజకారంలో ఉన్నప్పుడు జగన్‌కు మావిగన్ ఆలోచన రాలేదు. అంటే అమరావతి మీద ద్వేషంతో చేస్తున్నదే అని వేరుగా చెప్పాల్సిన పనిలేదు. మహా నగరాలతో 'మావిగన్' పోటీ పడుతుందని ప్రచారం కూడా మొదలెట్టారు. రాజ్యాంగంలో రాష్ట్రాలకు రాజధాని అనే పదం లేదని జగన్ చెప్పడం చూస్తుంటే, ఇలాంటి వ్యక్తిని ఎందుకు ఆదరించాలో ప్రజలు కూడా ఆలోచించాలి. హైదరాబాద్ మహా నగరం నుంచి వస్తున్న ఆదాయంతోనే తెలంగాణ నడుస్తోంది. ఇప్పుడు రేవంత్ ఫ్యూచర్ సిటీ అంటున్నారు. ఇది సాధ్యామా అన్నది కూడా ఆలోచించాలి. నగరాలు వాటంతటే అవే రావాలి తప్ప, చేస్తే రావు. అరావతి వేరు...ఫ్యూచర్ సిటీ వేరు అని గుర్తించాలి. ఆంధ్రప్రదేశ్‌కు ప్రస్తుతం విశాఖపట్నం నుంచి అధికంగా ఆదాయం వస్తోంది. అమరావతి మహా నగరంగా అభివృద్ధి చెందితే రాష్ట్ర ఆదాయం గణనీయంగా పెరుగుతుంది. రైతులు ఇచ్చిన భూములను అభివృద్ధి చేసి, అందులో కొంత భాగాన్ని విక్రయించి ఆ డబ్బుతో మౌలిక వసతులు కల్పించబోతున్నారు. హైదరాబాద్ ఇప్పటి రూపం సంతరించుకోవడానికి మూడు దశాబ్దాలకు పైగా పట్టింది. అభివృద్ధి అనేది నిరంతర పక్రియ. సంకుచితంగా ఆలోచించేవారు అభివృద్ధి గురించి ఆలోచించలేరు. అందుకే రాజకీయాలు వేరు. అభివృద్ధి వేరు. రాజకీయ పార్టీల నేతలకు దూరదృష్టి ఉండాలి. అభివృద్ధిపై అవగాహన ఉండాలి. వందేళ్ల ముందు గురించి ఆలోచించాలి. అంతేగాని రాజకీయాలతో వెనకేసుకుని బతుకుదామనుకునే వారు పాలకులు కాబోరు.

# బెంగాల్‌పై కన్నేస్తే..పాక్ ముక్కలే

పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ వ్యాఖ్యలపై కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఘాటుగా స్పందించారు. ఇలాంటి రెచ్చగొట్టే ప్రకటనలను ఆయన చేయకుండా ఉండాల్సిందని, బెంగాల్‌పై కన్నేస్తే పాకిస్థాన్ ఎన్ని ముక్కలుగా విడిపోతుందో భగవంతుడికే తెలియాలని అన్నారు. ఈ వ్యాఖ్యల పైనే తాజాగా రాజ్‌నాథ్ ఘాటుగా స్పందించారు. ఓ వార్తా సంస్థతో ఆయన మాట్లాడుతూ.. ఇలాంటి రెచ్చగొట్టే వ్యాఖ్యల వల్లనే 55 ఏళ్ల క్రితం పాక్ రెండుగా విడిపోయిన విషయాన్ని గుర్తుచేశారు. 1971లో జరిగిన యుద్ధంలో పాకిస్థాన్ నుంచి విడిపోయి బంగ్లాదేశ్ స్వతంత్ర దేశంగా ఏర్పడింది. నాడు బంగ్లా విముక్తి పోరాటానికి భారత సైన్యం అండగా నిలిచింది. ఉద్రిక్తతలను పెంచే ప్రకటనలు చేయవద్దని ఇస్లామాబాద్‌ను ఆయన హెచ్చరించారు. వారు బెంగాల్‌పై కన్నేస్తే.. ఈసారి పాక్ ఎన్ని ముక్కలవుతుందో ఆ దేవుడికే తెలియాలి అని వ్యాఖ్యానించారు. భారత్ భవిష్యత్తులో ఎలాంటి దుస్సాహసాలకు పాల్పడినా కోల్‌కతాపై దాడి చేస్తామని ఖవాజా ఆసిఫ్ గత శనివారంనాడు నోరుపారేసుకున్నారు. దీనిపై తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధినేత్ర మమతా బెనర్జీ, ఎంపీ అబిషేక్ బెనర్జీ కేంద్ర ప్రభుత్వంపై విమర్శలకు దిగింది. కోల్‌కతాపై దాడి చేస్తామని బహిరంగంగా బెదిరించినా ఖవాజా ఆసిఫ్ ప్రకటలను ఖండించే ధైర్యం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్‌షాకు లేకుండా పోయిందని అభిషేక్ బెనర్జీ విమర్శించారు. ఒక ఔన్సు ధైర్యం ఉన్నా కేంద్ర బలగాలకు, బీఎస్ఎఫ్, ఇండియన్ ఆర్మీకు పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను తిరిగి పట్టుకునేందుకు స్వేచ్ఛనివ్వాలని అన్నారు. మోదీ, అమిత్, రాజ్‌నాథ్ సింగ్‌కు ఆ సాహసం ఉందా? అని ప్రశ్నించారు. మమతా బెనర్జీ సైతం కోల్‌కతాపై దాడి చేస్తామన్న పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ వ్యాఖ్యలపై ప్రధాని మోదీ ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. భారత్ స్పందన తీవ్రంగా ఉంటుందని ఆయన ఎందుకు హెచ్చరించలేకపోతున్నారు? అని నిలదీశారు. ప్రధాని రాజీనామాకు డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో రాజ్‌నాథ్ సింగ్ తాజాగా స్పందించడం ప్రాధాన్యం సంతరించుకుంది.

# శబరిమలలో మహిళల ప్రవేశంపై నిషేధం

ఆలయంలో మహిళల ప్రవేశానికి సంబంధించి గతంలో వెలువడిన తీర్పును మంగళవారం జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని 9 మంది జడ్జీల ధర్మాసనం సమీక్షిస్తోంది. ఈమేరకు పిటిషన్‌దారుల వాదనలు వింటోంది. దీనికి ముందు కేంద్రం తన వివరణను సమర్పించింది. ఈ అంశం పూర్తిగా మత విశ్వాసాలకు సంబంధించినదని పేర్కొన్నారు. న్యాయసమీక్షకు అతీతమైందని వాదించారు. శబరిమల ఆలయంలో మహిళల ప్రవేశానికి సంబంధించి ఉన్న ఆంక్షలు కొనసాగించాలని సుప్రీంకోర్టును కోరారు. శబరిమల అయ్యప్ప ఆలయంలోకి 10-50 ఏళ్ల వయసున్న మహిళల ప్రవేశంపై నిషేధాన్ని రద్దు చేస్తూ 2018లో సుప్రీంకోర్టు చరిత్రాత్మక తీర్పు ఇచ్చింది. అయితే ఈ తీర్పుపై పలు రివ్యూ పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ క్రమంలోనే 9 మంది సభ్యుల విస్తృత ధర్మాసనం ఈ కేసును విచారిస్తోంది. శబరిమల ఆలయంలో మహిళల ఎంట్రీ అంశంపై ఇవాళ సుప్రీంకోర్టులో విచారణ జరుగుతున్నది. 9 మంది సభ్యుల ధర్మాసనం విభిన్న కోణాల్లో ఈ అంశాన్ని విచారిస్తున్నది. సుప్రీం ధర్మాసనంలో సీజేఐ సూర్యకాంత్‌తో పాటు జస్టిస్ బీవీ నాగరత్న, ఎంఎం సుందరేశ్, అషానుద్దిన్ అమానుల్లా, అరవింద్ కుమార్, ఆగస్టిన్ జార్జ్ మాసి, ప్రసన్న బి వర్లే, ఆర్ మహాదేవన్, జోయ్‌మాల్యా బాగ్చీ ఉన్నారు. 10 నుంచి 50 ఏళ్ల వయసున్న మహిళలకు శబరిమల ఆలయంలోకి ప్రవేశం లేదన్న అంశంతో పాటు మరికొన్ని అంశాలను సుప్రీంకోర్టు పరిశీలిస్తున్నది. అయితే సుప్రీం ధర్మాసనం ముందు కేంద్ర ప్రభుత్వం తన వైఖరిని స్పష్టం చేసింది. కేరళలోని శబరిమల ఆలయంలోకి మహిళల ప్రవేశం విషయంలో ఉన్న నిబంధనలను కేంద్ర ప్రభుత్వ సమర్థించింది. అయితే ఆ అంశం మత విశ్వాసాలకు చెందుతుందని, మతం పరిధిలోకి వస్తుందని, జుడిషియల్ పరిధిలోకి ఇది రాదని ప్రభుత్వం చెప్పింది. కేంద్రం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా తన వాదనలు వినిపించారు. ఏదైనా అశాస్త్రీయ విధానం ఉంటే, దాన్ని శాసనాల ద్వారా పరిష్కరించుకోవచ్చు అన్నారు. ప్రతి మతపరమైన విధానాన్ని గౌరవించాలని, ప్రతి అంశాన్ని హుందాతనానికి, శరీర స్వేచ్ఛకు ఆపాదించలేమన్నారు. మసీదుకు వెళ్లినా, గురుద్వారకు వెళ్లినా.. ముఖాన్ని కప్పుకోవాల్సి వస్తుందని, అప్పుడు నా గౌరవాన్ని, హక్కును లాక్కున్నారని అనలేమని తుషార్ మెహతా చెప్పారు. మతపరమైన స్వేచ్ఛను రాజ్యాంగం రక్షిస్తుందన్నారు.

# రేవంత్ సవాల్‌ను తిప్పికొట్టిన పినరయ్

అంశంపై చర్చించేందుకు సిద్ధంగా ఉన్నానని, చర్చకు రావాలని పినరయి విజయన్‌కు సవాల్ విసిరారు. తెలంగాణ ప్రభుత్వ పనితీరును విమర్శిస్తూ కేరళ సీఎం పినరయి విజయన్ రాసిన లేఖపై సీఎం రేవంత్‌రెడ్డి మరోసారి స్పందించారు. కేరళ ప్రభుత్వ పనితీరుపై తన విమర్శలను ఎంతో గౌరవప్రదంగా, హుందాగా వ్యక్తం చేశానని అన్నారు. విజయన్ మాత్రం తక్కువ స్థాయి భాషను ఉపయోగించాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. ' మీ అసహనపూరిత వ్యాఖ్యలకు నేను అదే రీతిలో స్పందించను. మీరు నా రాష్ట్రానికి వచ్చినప్పుడు, ఒక అతిథికి చేయాల్సిన అన్ని మర్యాదలు చేస్తానని మాట ఇస్తున్నా. ప్రస్తుత తెలంగాణ పరిస్థితికి మీరు నీతి ఆయోగ్ ఎస్డీజీ ఇండెక్స్ 2023-24ని ప్రామాణికంగా చూపిస్తున్నారు. ఆ సూచీ డిసెంబర్ 2023తో ముగిసిన బీఆర్ఎస్ పదేళ్ల దుష్పరిపాలనను ప్రతిబింబిస్తుంది. మా ప్రభుత్వం 28 నెలలు పూర్తి చేసుకుంది. 2024-25లో తెలంగాణ జీఎస్డీపీ రూ.16.12 లక్షల కోట్లుగా ఉండి.. 10.7 శాతం వృద్ధిని నమోదు చేసింది. ఇది జాతీయ సగటు 9.9 శాతం కంటే ఎక్కువ. కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర, కేరళలను అధిగమించి భారత్‌లోనే అత్యధిక తలసరి ఆదాయం ఉన్న రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది. కేరళ ప్రజలకు మీ హయాంలో ఏం జరిగిందో చూపించండి' అని ఎక్స్‌లో పేర్కొన్నారు.

# రూ.39,436 కోట్లతో విలువైన 31 ప్రాజెక్టులు

గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఏపీలో ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల తయారీపై ప్రత్యేక దృష్టి సారించాలని ఈ సందర్భంగా చంద్రబాబు సూచించారు. సాగు వ్యర్థాల సద్వినియోగం కోసం యూనిట్ల ఏర్పాటుకు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. ఆధునిక భద్రతా ప్రమాణాలతో పారిశ్రామిక ప్రాజెక్టులు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. రాయలసీమను సౌరవిద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా తీర్చిదిద్దాలని ఈ సందర్భంగా అధికారులకు చంద్రబాబు దిశానిర్దేశర చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో 325 గిగావాట్ల సౌరవిద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఉందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. రానున్న రోజుల్లో సౌరవిద్యుత్ ఉత్పత్తి మరింత పెరిగేలా చర్యలు తీసుకోవాలని, సౌరవిద్యుత్ సామర్థ్యానికి అనుగుణంగా పెట్టుబడులు ఆకర్షించాలని సీఎం సూచించారు.

# కోమాలో ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ

ఖమేనీని తదుపరి సుప్రీం లీడర్‌గా ఎన్నుకున్నారు. సుప్రీం లీడర్ అయిన తర్వాత కూడా మొజ్తాబా ఎక్కడా కనిపించలేదు. మొజ్తాబా తీవ్రంగా గాయపడ్డారని, ప్రాణాలు కూడా కోల్పోయి ఉండొచ్చని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అప్పట్లో అన్నారు. ఖమేనీని చికిత్స నిమిత్తం రష్యాలోని మాస్కోకు తరలించారని కూడా వార్తలు వచ్చాయి. ÷రిజ్తాబా ఖమేనీ ఇరాన్‌లోనే ఉన్నారని, బయటకు వెల్లడించలేని కారణాల వల్ల ఆయన బహిరంగంగా కనిపించడం లేదని రష్యా రాయబారి తెలిపారు . కాగా, మొజ్తాబా ఖమేనీ ఆరోగ్యంపై వచ్చిన ఈ వార్తలు ఇరాన్ రాజకీయాల్లో కీలక మార్పులకు దారి తీసే అవకాశం ఉంది. అయితే ఇప్పటివరకు ఇరాన్ ప్రభుత్వం లేదా అధికార వర్గాలు ఈ వార్తను అధికారికంగా ధ్రువీకరించలేదు. అందువల్ల ఇప్పటికి ఇవి కేవలం నివేదికల ఆధారంగా వచ్చిన సమాచారం మాత్రమే.



# ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత చారిత్రాత్మకం

### - మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డికి మతి భ్రమించింది - టిడిపి సీనియర్ నేత ఆర్.జె.వెంకటేష్ ఆరోపణలు

మదనపల్లె (ప్రజా సీమ) : ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధానిగా అమరావతికి పార్లమెంట్ నందు చట్టబద్ధత లభించడం,రాష్ట్రపతి ఆమోదించడం ఓ చారిత్రాత్మక అధ్యాయమని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆర్.జె.వెంకటేష్ పేర్కొన్నారు.మంగళవారం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో టిడిపి పట్టణ అధ్యక్షులు నాదెళ్ల అరుణ్ తేజ,ఏపీ హజ్ కమిటీ డైరెక్టర్ పఠాన్ ఖాదర్ ఖాన్,రాటకొండ మధుబాబు,ఎస్.ఏ మస్తాన్,దాదు తదితరులతో కలిసి ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆర్.జె వెంకటేష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పునర్విభజన తర్వాత 2014లొ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిందని అప్పట్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాయలసీమ,ఉత్తర కోస్తాలకు కేంద్ర బిందువైన అమరావతిని రాజధానిగా ప్రకటించి రైతుల నుండి దాదాపు 33 వేల ఎకరాలు భూసేకరణ చేయడం జరిగిందన్నారు.దీనికి దేశ ప్రధాని నరేంద్ర మోడీ సైతం ఆమోదించి అభివృద్ధికి సహకరిస్తామని తెలిపారన్నారు.అప్పటి ప్రతిపక్ష నేత,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సైతం అమరావతికి మద్దతు తెలిపారన్నారు.2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ,అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మూడు రాజధానుల పేరిట మూడుముక్కలాట ఆడారని,అమరావతిపై విషం చిమ్మారని ఆగ్రహం వ్యక్తం చేశారు.అంతేకాకుండా శాసనమండలిలో చైర్మన్ మహమ్మద్ షరీప్ మీద తీవ్ర ఒత్తిడి తీసుకొచ్చారని,అయినప్పటికీ ఆయన తలొగ్గలేదన్నారు.ఇక 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అమరావతి అభివృద్ధి శరవేగంగా జరుగుతోందని ప్రధాన మోడీ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఏపీ శాశ్వత రాజధానిగా అమరావతికి చట్టబద్ధత తీసుకొచ్చారని,ఈ నిర్ణయాన్ని దేశ ప్రజలంతా స్వాగతించడం గర్వకారణమన్నారు.అయితే దీనిని జీర్ణించుకోలేని జగన్ మావిగన్ పేరుతో కొత్త ప్రతిపాదన తీసుకొచ్చారని,ఇది ఆయన అవివేకానికి నిదర్శనమని ఎద్దేవా చేశారు.ఏపీ రాజధానిగా అమరావతిని దేశమంతా ఆమోదిస్తుంటే మాజీ సీఎం జగన్,వైసీపీ నాయకులు దీనిని సమర్థించకపోవడం ఊరంతా ఒకదారైతే- ఉలిపి కట్టెది ఒకదారి అన్న చందంగా ఉందని ఎద్దేవా చేశారు.ఇప్పటికైనా మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి ఇలాంటి విధానాలు విడనాడి రాజధాని అమరావతి మరియు రాష్ట్ర అభివృద్ధికి సహకారం అందించాలని హితవు పలికారు.

# ప్రశ్నిస్తే దాడులా..?

### - ఆంధ్రజ్యోతి కార్యాలయంపై దాడి యత్నం దుర్మార్గం : -టిడిపి రాజంపేట పార్లమెంట్ అధ్యక్షు లు సుగవాసి ప్రసాద్ బాబు



రాయచోటి (ప్రజాసీమ) : హైదరాబాద్‌లోని ఏబీఎన్ - ఆంధ్ర జ్యోతి కార్యాలయంపై వైసీపీ శ్రేణులు దాడికి యత్నించడం తీవ్రంగా ఖండనీయమని రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు తెలియజేశారు. రాయచోటి పట్టణం గాలివీడు రోడ్డులోని టీడీపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను మీడియా ప్రశ్నిస్తే దాడులకు దిగడం వైసీపీ రాక్షస స్వభావాన్ని బయటపెడుతోందని మండిపడ్డారు.అమరావతి రాజధాని విషయంలో వైసీపీ ప్రజలను మోసం చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి నుంచి వెనక్కి నెట్టారని, ఈ అంశంపై మీడియా నిజాలు బయటపెడితే వైసీపీ నేతలు జీర్ణించుకోలేక దౌర్జన్యానికి దిగుతున్నారని తెలిపారు.ప్రజాస్వామ్యంలో మీడియా నాలుగో స్థంభమని, దాని గొంతు నొక్కే ప్రయత్నం చేయడం రాజ్యాంగ విరుద్ధమని స్పష్టం చేశారు.ప్రశ్నలకు సమాధానం చెప్పలేని వైసీపీ నేతలు రౌడీ మూకలతో కలిసి దాడులకు దిగడం ప్రజాస్వామ్యంపై దాడితో సమానమని విమర్శించారు. వైసీపీకి ఉన్న రౌడీ సంస్కృతి ఈ ఘటనతో మరోసారి బట్టబయలైందని, తమ సొంత మీడియా ద్వారా ఇతరులపై ఆరోపణలు చేస్తూ... తమ తప్పులను ఎత్తిచూపిన వారిపై దాడులకు దిగడం దుర్మార్గమని పేర్కొన్నారు.ఈ ఘటనకు బాధ్యులైన వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ తప్పు చేసినవారు చట్టం నుంచి ఎప్పటికీ తప్పించుకోలేరని హెచ్చరించారు. అలాగే మీడియా స్వేచ్ఛను కాపాడేందుకు టీడీపీ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

# కూటమి ప్రభుత్వం చేసేది గోరంత - ప్రచారం కొండంత

**- సోషల్ మీడియా వినియోగంలో వైఎస్సార్సిపి ముందుండాలి**
**- మదనపల్లె వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ స్పష్టం**



మదనపల్లె (ప్రజా సీమ) : చేసిన మంచిని ప్రచారం చేసుకోవడంలో వైయస్సార్సిపి సోషల్ మీడియా వైఫల్యం చాలా వుందని,ఇకపై సోషల్ మీడియా ను వాడుకవడంలో మనం ముందు వుండాలని వైయస్సార్సిపి శ్రేణులకు మదనపల్లె వైయస్సార్ సిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ దిశానిర్దేశం చేసారు.మంగళవారం మదనపల్లె పట్టణం అవెన్యూ రోడ్డులోని వైయస్సార్సిపి కార్యాలయంలో ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ,మహిళ,యువజన,ఐటీ విభాగాల ప్రతినిధులు,ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మదనపల్లె నియోజకవర్గ పరిశీలకులు అనూషా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ గ్రామాలలో డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని,అందుకు గ్రామ, మండల,నియోజకవర్గ స్థాయి కమిటీ సభ్యులు గ్రామాలలో సహకారం ఇవ్వాలని కోరారు.గ్రామ పంచాయతీల వారిగా కష్టపడే ప్రతి నాయకుడికి జగన్ 2.0లో పూర్తిస్థాయి గుర్తింపు వుంటుందని భరోసానిచ్చారు.వైఎస్సార్ సిపి గ్రామ,మండల,మున్సిపల్ వార్డు సంస్థాగత కమిటీల డిజిటలైజేషన్ ప్రక్రియను త్వరగా పూర్తి శ్రీచేసి పార్టీ గుర్తింపు కార్డులు అందజేయాలని సూచించారు.నియోజకవర్గంలో సుమారు 2 నెలలపాటు రచ్చబండ కార్యక్రమాలు నిర్వహించి కమిటీలను రూపొందించిన సమన్వయకర్తలు,పరిశీలకులకు అభినందనలు తెలిపారు.రూపొందించిన కమిటీల డిజిటలైజేషన్లో చోటు చేసుకున్న ఆలస్యంపై చర్చించారు.ప్రతి ఒక్కరికీ గుర్తింపు కార్డులు అందజేయాలని వివరించారు.ముఖ్యంగా దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా అభివృద్ధి,సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు.కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు విస్మరించడం,పూర్తిస్థాయిలో అమలు చేయకపోయినా,సోషల్ మీడియా వేదికగా అంతా మేము చేస్తున్నామని ఊదరగొట్టుకోవడం పరిపాటిగా మారిందని వివరించారు.మనం నవరత్నాలు ద్వారా ప్రజలకు చేసిన మేలు, అభివృద్ధి, సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిదారులకు ప్రత్యక్ష లబ్దిని మరోసారి ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం వుందని సూచించారు.ఈ కార్యక్రమంలో పరిశీలకురాలు ఎన్.అనూషా రెడ్డి,మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి విఎస్.రెడ్డి,నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు డి.హర్షవర్ధన్ రెడ్డి,డిజిటల్ కో-ఆర్డినేటర్ యాసిన్,చిప్పిలి మల్లికార్జున రెడ్డి,నవాజ్,ఆవుల సోమశేఖర్ రెడ్డి,మజ్జిగ కేశవ యాదవ్,చెన్నకృష్ణ,గ్రానైట్ మహేశ్,వడిగల శ్రీకాంత్ రెడ్డి,చరణ్,నజీర్,శారద రెడ్డి,నాగమణి,రవితేజ,రమణ,దామోదర్,మహేష్ మరియు వివిధ మండలాల పార్టీ నాయకులు,అభిమానులు,మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.


# ఏబీఎన్ -- ఆంధ్రజ్యోతి కార్యాలయంపై హేయమైన చర్య

**జనసేన నాయకులు మాదాసు నరసింహా**




చిట్వేలి (ప్రజా సీమ) : వైసీపీకి సంబంధించిన వ్యక్తులు దాడికి ప్రయత్నించడాన్ని ఖండిస్తున్నాను. జనసేన నాయకులు మాదాసు నరసింహా, అన్నారు. మంగళవారం, సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ చర్యలపై ఖండిస్తున్నామని.ఏబీఎన్ -- ఆంధ్రజ్యోతి సంస్థల ఎం.డి. శ్రీ వేమూరి రాధాకృష్ణ ,చేసిన విశ్లేషణను జీర్ణించుకోలేని వైసీపీ నాయకులు దాడులకు దిగడం అప్రజాస్వామికం. ఆ వ్యాఖ్యలు నచ్చకపోతే ప్రజాస్వామ్యరీతిలో సమాధానం ఇవ్వాలి. ఆ పార్టీ అధికారంలో ఉన్నప్పుడూ కూడా టిడిపి కార్యాలయంపై దాడి చేసి విధ్వంసం సృష్టించింది. ఇటువంటి చర్యలను ప్రజాస్వామ్యవాదులు, పత్రిక స్వేచ్ఛను ఆకాంక్షించేవారు దీనిని అందరూ ఖండించాలి అని నరసింహ అన్నారు పత్రికా స్వేచ్ఛకు భంగం వాటి ప్రయత్నాలు చేయడం వైసీపీకి తగదని ఆయన అన్నారు.

# మీ సేవా కేంద్రాల అనుమతి పై పునర్ పరిశీలించండి -- ఎమ్మార్వోకు వినతి



పుల్లంపేట ప్రజా సీమా న్యూస్: పుల్లంపేట మండల కేంద్రంలో మీ సేవా (సీఎస్) కేంద్రాల అనుమతుల విషయంలో వివాదం తలెత్తింది. ఇప్పటికే పుల్లంపేటలో పనిచేస్తున్న సి.ఎస్ సెంటర్ యజమాని సురేష్, పక్క గ్రామ పంచాయతీలో అనుమతి పొందిన మరో మీ సేవా కేంద్రాన్ని మండల కేంద్రంలో ఏర్పాటు చేయడం తమ జీవనాధారంపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఎమ్మార్వోకు ఫిర్యాదు చేశారు. తమ గ్రామపంచాయతీ పరిధిలోనే కేంద్రాలు నిర్వహించుకోవాలని, ఒకే ప్రాంతంలో రెండు కేంద్రాలు నడవడం వల్ల ముందుగానే ఆరోకోరా జరుగుతున్న సెంటర్ మరియు సచివాలయంలో అన్ని సర్వీస్ లు ఉన్నాయని అది కాకుండా మరో సెంటర్ కు అనుమతి ఇవ్వడం తీవ్రమైన ప్రభావం చూపుతుందని మా జీవన ఉపాధి పై తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే ఉన్న కేంద్రానికి సమీపంలో మరో కేంద్రానికి అనుమతి ఇవ్వడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులైన ఎమ్మార్వో అటువంటి అనుమతులను పునఃసమీక్షించి, స్థానికంగా ఉన్న కేంద్రాల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని తగిన చర్యలు తీసుకోవాలని సి.ఎస్ సెంటర్ నిర్వాహకులు కోరుతున్నారు.

# కృత్రిమ మేధస్సుపై మిట్స్ వర్శిటీలో వృత్తిపర అభివృద్ధి కార్యక్రమం

**- హాజరైన ఎన్.ఐ.టి.టి.ఆర్ ప్రొఫెసర్లు డాక్టర్ పి.మల్లిగా,డాక్టర్ సి.శుభ**






కురబలకోట (ప్రజా సీమ) : మదనపల్లె సమీపంలోని (మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ నందు మంగళవారం ఇంటర్నల్ క్వాలిటీ అస్సురెన్సు సెల్ (ఐక్యూఎసి) విభాగం వారు నేషనల్ ఇన్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ టీచర్స్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్ (ఎన్ఐటిటిటిఆర్),చెన్నై వారి సహకారంతో బోధన మరియు అభ్యాసంలో కృత్రిమ మేధస్సు యొక్క వినియోగం అనే అంశంపై ఐదురోజుల వృత్తిపర అభివృద్ధి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ పి.మల్లిగా,ప్రొఫెసర్ అండ్ హెడ్,కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం మరియు ఎడ్యుకేషనల్ మీడియా అండ్ టెక్నాలజీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సి.శుభ ఎన్.ఐ.టి.టి.ఆర్ చెన్నై పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ మల్లిగా మాట్లాడుతూ ఉన్నత విద్యలో కృత్రిమ మేధ యొక్క పెరుగుతున్న ప్రాముఖ్యతను వివరిస్తూ,బోధన-అభ్యసన ప్రక్రియలను మరింత సమర్థవంతంగా మార్చేందుకు అధ్యాపకులు ఏ.ఐ ఆధారిత సాధనాలను వినియోగించుకోవాలని సూచించారు.పాఠ్య ప్రణాళిక రూపకల్పన మరియు పరిశోధనలో ఏ.ఐ సాంకేతికతలను అనుసంధానం చేయడం అవసరమని తెలిపారు.అభ్యసన వనరుల అభివృద్ధి,డిజిటల్ కంటెంట్ సృష్టి మరియు వ్యక్తిగతీకరించిన అభ్యసనంలో ఏ.ఐ పాత్రను వివరించారు.ఏఐ ఆధారిత సాధనాలను ఉపయోగించి అడాప్టివ్ లెర్నింగ్ సిస్టమ్స్ ప్రతి విద్యార్థి నేర్చుకునే వేగం మరియు సామర్థ్యానికి అనుగుణంగా పాఠ్యాంశాన్ని మార్చుతాయన్నారు.కంటెంట్ క్రియేషన్ టూల్స్ ద్వారా ప్రెజెంటేషన్స్,వీడియోలు,క్విజ్‌లు సులభంగా రూపొందించవచ్చునన్నారు.వర్చువల్ క్లాస్‌రూమ్స్ ద్వారా ఆన్లైన్ బోధనను సమర్థవంతంగా నిర్వహించవచ్చునన్నారు. ప్లేజరిజం చెకర్స్ కాపీ తనిఖీ సాధనాలు విద్యార్థుల అసైన్‌మెంట్‌లలో కాపీ కంటెంట్‌ను గుర్తించి,డేటా అనాలిటిక్స్ టూల్స్ విద్యార్థుల పనితీరును విశ్లేషించి బోధనను మెరుగుపరచడంలో సహాయపడతాయి.ఏఐ సాధనాల వినియోగంతో బోధన మరింత సమర్థవంతంగా,వేగంగా మరియు విద్యార్థి ఆధారితంగా రూపాంతరం చెందుతుందని తెలిపారు.అనంతరం డాక్టర్ సి.శుభ మాట్లాడుతూ విద్యా రంగంలో సాంకేతిక పరిజ్ఞానం వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ కాలంలో,ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు అధ్యాపకులకు కొత్త అవకాశాలను అందించడంతోపాటు విద్యా ప్రమాణాలను మరింత ఉన్నతంగా తీసుకెళ్తాయన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వి.రామనాథన్,ఐక్యూఎసి కో-ఆర్డినేటర్ డాక్టర్ కే.సతీష్,విభాగాధిపతులు,కో-ఆర్డినేటర్ డాక్టర్ అనురాధ మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికుల సంక్షేమమే ఏపిపిటిడి ఈయు లక్ష్యం

**- ఆర్టీసీ సిబ్బందిపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి**
**- ఈయు రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు పలిశెట్టి దామోదర్ రావు,జి.వి నరసయ్య**





మదనపల్లె (ప్రజా సీమ) : ఆర్టీసీ కార్మికుల సంక్షేమమే ఏపిపిటిడి ఎంప్లాయిస్ యూనియన్ లక్ష్యమని,రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్త్రీ-శక్తి మహిళల ఉచిత ప్రయాణ పథకం విజయవంతం చేయడంలో ఆర్టీసీ సిబ్బంది అంకితభావంతో పని చేస్తున్నారని,ఈ పథకం అన్ని వర్గాల ప్రజలలో మంచి పేరు వచ్చిందని,కానీ స్త్రీ-శక్తి ద్వారా ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎవరు పట్టించుకోవడంలేదని,ఇంకా విజయవంతం కావాలన్నా సిబ్బంది ఎదుర్కొంటున్న ఇబ్బందులు తగ్గాలన్న వెంటనే మూడువేల బస్సులను పెంచాలని,ఖాళీలు ఉన్న కండక్టర్,డ్రైవర్స్ మెకానిక్లను నియమించేందుకు ప్రభుత్వం వెంటనే అనుమతులు ఇవ్వాలని ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పలిశెట్టి దామోదరరావు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.వి.నరసయ్య డిమాండ్ చేశారు.మంగళవారం మదనపల్లి-1 డిపో ఆవరణలో జిల్లా అధ్యక్షులు యస్.పి.బాబు అధ్యక్షతన జిల్లా కార్యదర్శి బి.సాంబశివారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళన సమావేశం నిర్వహించారు.ఈ సభలో ముఖ్య అతిథులుగా పలిశెట్టి దామోదరరావు,ప్రధాన కార్యదర్శి జి.వి.నరసయ్యలు హాజరయ్యారు.

ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు పలిశెట్టి దామోదర రావు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన శ్రీ -శక్తి పథకాన్ని సిబ్బంది విజయవంతం చేస్తున్నప్పటికీ తనిఖీ అధికారులు రాసే తప్పుడు కేసులుపై పనిష్మెంట్ ఇస్తున్న విధానాలు మానుకోవాలన్నారు.అలాగే ప్రభుత్వం పీపీపీ విధానంలో ప్రైవేట్ వ్యక్తుల ద్వారా ఆర్టీసీలో విద్యుత్ బస్సులు ప్రవేశ పెట్టాలని చూస్తున్నదని, ఈ నిర్ణయాలు వలన ఆర్టీసి దశలవారిగా ప్రవేటుపరం అవుతుందని ఇది సరైన విధానం కాదన్నారు.అనంతరం ప్రధాన కార్యదర్శి జి.వి.నరసయ్య మాట్లాడుతూ అరకొర పాత బస్సులతో అధిక పనిబారాలతో డ్రైవర్లు,కండక్టర్లు,మైంటెనెన్సు సిబ్బంది పనిఒత్తిడిలో కూడా ఆర్టీసీ సిబ్బంది నిబద్ధతగా పని చేస్తున్నారని,స్త్రీ-శక్తి పథకము అమలైనప్పటి నుండి ఒకవైపు ఓవర్ లోడ్,మరొక వైపు ప్రయాణికుల రద్దీ పెరగడం,బస్సులు సరిపోకపోవడం వీటన్నిటికీ భాద్యులుగాచేస్తూ ఆర్టీసీ సిబ్బంది విధినిర్వహణలో ఉండగానే వారిపై దాడులు చేస్తున్నా బాధ్యత లేకుండా చోద్యం చూస్తున్న డిపో అధికారులను ఉన్నతాధికారులు తగిన ఆదేశాలు ఇచ్చి దాడులకు పాల్పడిన వారిపట్ల కఠినంగా వ్యవహరించి పోలీస్ కేసులు నమోదు చేయించి ఇటువంటివి పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ యాజమాన్యం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సమావేశంలో పాల్గొన్న జోనల్ అధ్యక్ష,కార్యదర్శులు పి.యస్.ఖాన్,యన్.రాజశేఖర్ మాట్లాడుచూ కడప ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వద్ద పెండింగులో వున్న రిమూవల్,ఇంక్రిమెంట్ అప్పీల్స్ అన్నీ త్వరగా పరిష్కారం చేయాలని కోరామని తెలిపారు.అలాగే డిసెంబరులో జరిగే సి.సి.యస్ సొసైటీకి ఎన్నికల్లో మదనపల్లి జిల్లాలోని 5 డిపోలలో ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులను గెలిపించాలని కోరారు.1,2 డిపోల గౌరవ అధ్యక్షులు యన్.నాగూర్ వలి (షో ఆఫ్ శీనా) తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు ఎల్లవేళలా ముందుండి పనిచేస్తానని హామీఇచ్చారు.ఇందులో భాగంగా మదనపల్లి-1 డిపో యన్.యం.యు,బహుజన వర్కర్స్ అండ్ వై.యస్.ఆర్.యూనియన్ల నుండి పి.వి.భయారెడ్డి,కె.శివయ్యయస్. కృష్ణారెడ్డిల ఆధ్వర్యంలో 56 మంది ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు పలిశెట్టి దామోదరరావు,జి.వి.నరసయ్యల సమక్షంలో ఈయులో చేరారు.ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు యన్.విజయకుమార్,పి.యన్.బి.రెడ్డిలు,జోనల్ కమిటీ సభ్యులు డి.ఓబుల్ రత్నం,వి.టి.నాథ్,జి.సుబ్రమణ్యం,యన్.సి.శేఖర్ జిల్లా నాయకులు కె.వి.రమణ,జి.మధు, బి.యస్.బాబు, చలమారెడ్డి,వి.యస్. అలి,హుస్సేన్,యం.యస్.వాసులు, బి.మధు,ఎ.సెల్వి,యం.చంద్రకళ,సి.సుగుణ,5 డిపోల అధ్యక్ష,కార్యదర్శులు,వర్కింగ్ ప్రెసిడెంట్లు,ట్రెజరర్లు,సి.సి.యస్ డెలిగేట్లు,గ్యారేజ్ అధ్యక్ష,కార్యదర్శులతో పాటుగా 300 మంది ఎంప్లాయీస్ యూనియన్ కార్యకర్తలు,మహిళలు,గ్యారేజీ సిబ్బంది పాల్గొని సభ జయప్రదం చేశారు.

# విద్యుత్ పొదుపు పై అవగాహన అవసరం

### విద్యుత్ ఎస్ ఈ సోమ శ్రీనివాసులు







రాజంపేట (ప్రజా సీమ) : రాజంపేట విద్యుత్ కార్యాలయంలో ఈ రోజు విద్యుత్ సేవల పురోగతి, వేసవి కాలానికి సంబంధించిన ముందస్తు ఏర్పాట్లు, ప్రజలకు అందించే సేవల నాణ్యతపై సమగ్ర సమీక్ష సమావేశం సూపరింటెండింగ్ ఇంజనీర్ సోమ శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించబడింది. సమావేశంలో అధికారులు వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించగా, ఎస్ ఈ క్రింది సూచనలు మరియు ఆదేశాలు జారీ చేశారు: ప్రజల విద్యుత్ సమస్యలపై అధికారులు నిరంతరం అందుబాటులో ఉండి, వారు ఎదుర్కొనే విద్యుత్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి. వేసవి కాలంలో క్షణం విద్యుత్ నిలిచినా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడతారు కాబట్టి, నిరంతర మరియు నాణ్యమైన విద్యుత్ సరఫరా కోసం ముందస్తు చర్యలు తప్పనిసరిగా తీసుకోవాలి. ప్రజల ఫిర్యాదులను అధిక ప్రాధాన్యతతో పరిష్కరించాలి, ఫిర్యాదు పరిష్కార వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని సూచించారు. విధి లైట్లు పగటి పూట వెలగకుండా పర్యవేక్షణను కట్టుదిట్టం చేయాలని ఆదేశించారు. కరెంటోళ్ల జనబాట కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించి, ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా గ్రామాల్లో భద్రతా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజల్లో విద్యుత్ భద్రతపై అవగాహన పెంపొందించాలని ఆదేశించారు. ఆర్ డి ఎస్ ఎస్ పథకం క్రింద చేపట్టిన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి, గ్రామీణ ప్రాంతాలకు త్రీ-ఫేస్ విద్యుత్ సరఫరా అందించేందుకు చర్యలు వేగవంతం చేయాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ ప్రసన్నాంజనేయులు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజశేఖర్ రెడ్డి, డీఈఈలు, ఏఈలు, అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు. పోలీ ఎస్సీ కాలనీలో సోలార్ రూఫ్‌టాప్ పనుల పరిశీలన:సమీక్ష అనంతరం ఎస్ ఈ సోమ శ్రీనివాసులు రాజంపేట మండలం పోలీ ఎస్సీ కాలనీలో ఎస్సీ,ఎస్టీ వినియోగదారులకు నెలకు 200 యూనిట్లలోపు వినియోగం ఉన్న కుటుంబాలకు ఉచితంగా అందిస్తున్న సోలార్ రూఫ్‌టాప్ వ్యవస్థల ఏర్పాటు పనులను పరిశీలించారు. పరిశీలన సందర్భంగా ఆయన పనుల పురోగతిని సమీక్షించి, లబ్ధిదారులతో మాట్లాడారు. పేద మరియు అంచున ఉన్న వర్గాలకు శుభ్రమైన విద్యుత్‌ను అందించడం, విద్యుత్ బిల్లుల భారం తగ్గించడం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. తరువాత పోలీ గ్రామంలో గ్రామస్థులతో సమావేశం నిర్వహించి సోలార్ రూఫ్‌టాప్ ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. సోలార్ వ్యవస్థల ద్వారా విద్యుత్ బిల్లులు తగ్గడం, దీర్ఘకాలిక లాభాలు, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలను వివరించారు. రాజంపేట డివిజన్‌లోని రాజంపేట, నందలూరు, వొంటిమిట్ట, సిద్ధొట్, సుందుపల్లి, వీరబల్లి మండలాల్లో మొత్తం 4,051 ఎస్సీ/ఎస్టీ సర్వీసులకు ?5.82 కోట్లు వ్యయంతో సోలార్ రూఫ్‌టాప్ వ్యవస్థలు ఉచితంగా ఏర్పాటు చేయబడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజశేఖర్ రెడ్డి, డీఈఈలు సురేంద్ర, సుబ్రహ్మణ్యం, ఏఈ ఈశ్వర్ రాజు, కాంట్రాక్టర్ శ్రీ రెడ్డయ్య నాయుడు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

### - తాళ్లపల్లి పిహెచ్సిలో అవగాహన




వేంపల్లె మేజర్ న్యూస్: ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని తాళ్లపల్లి పిహెచ్సి వైద్యులు డా.శాంతి సుశేన్, డా.పృధ్వీకుమార్ రెడ్డి లు ఘనంగా నిర్వహించారు. మంగళవారం తాళ్లపల్లి పిహెచ్సి సిబ్బందితో కలిసి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వైద్యులు మాట్లాడుతూ మానవ శరీరం ఒక దేవాలయం వంటిదని, దీనిని పరిశుభ్రం, ఆరోగ్యంగా ఉంచాలని కోరారు. మనిషికి ఆరోగ్యానికి మించిన ఆస్తి మరోకటి లేదన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, యోగా, ధ్యానంతో పాటు వ్యాయామం చాలా అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ వెంకటరత్నం, హెచ్ఇ రెడ్డికుమారి, సూపర్వైజర్లు అరుణాదేవి, అంకయ్య తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# వేసవి సెలవులలో ఊరెళ్తున్నారా...

# అయితే జాగ్రత్తలు పాటించండి

### - నీటి వనరుల వద్ద పిల్లల పట్ల ప్రత్యేక నిఘా ఉంచాలి

### - అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి సూచనలు



మదనపల్లె (ప్రజా సీమ) : వేసవి సెలవుల్లో పిల్లలతో కలిసి విహారయాత్రలకో,సొంత ఊళ్లకు వెళుతున్నారా అయితే జాగ్రత్త.అప్రమత్తంగా ఉండి తమ ఆస్తులను రక్షించుకోవాలన జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి కోరారు.మంగళవారం ఆయన జిల్లా ప్రజలను ఉద్దేశించి పలు కీలక భద్రతా సూచనలు జారీ చేశారు.

**ఇల్లు భద్రంగా ఉండాలంటే.**

ఇంటికి తాళం వేసి వెళ్లే ముందు ప్రధాన ద్వారంతో పాటు వెనుక తలుపులు,కిటికీలు సరిగ్గా మూసివేయాలి. ఫలానా ఊరు వెళ్తున్నాం.. ఇప్పుడు అక్కడ ఉన్నాం అంటూ ఫేస్‌బుక్,వాట్సాప్ స్టేటస్‌లు పెట్టడం వల్ల దొంగలకు సమాచారం ఇచ్చినట్లు అవుతుందని హెచ్చరించారు.రాత్రి వేళల్లో ఇంట్లో,బయట లైట్లు వెలిగేలా చేయాలని,పక్కింటి వారు లేదా నమ్మకస్థులకు సమాచారం ఇవ్వడం ద్వారా ఇంటిపై నిఘా ఉంటుందని తెలిపారు.నగదు,బంగారం వంటి విలువైన వస్తువులను ఇంట్లో ఉంచకుండా బ్యాంక్ లాకర్లలో భద్రపరుచుకోవడం ఉత్తమమని సూచించారు.

**పిల్లల భద్రత తల్లిదండ్రులదే**

పరీక్షలు ముగిసి సెలవులు ప్రారంభమైన నేపథ్యంలో విద్యార్థులు,చిన్న పిల్లల భద్రతపై తల్లిదండ్రులు ప్రత్యేక నిఘా ఉంచాలని ఎస్పీ కోరారు. సరదా కోసం పిల్లలు ప్రమాదకరమైన చెరువులు,బావులు,కాలువల వద్దకు వెళ్లకుండా చూడాలని,నీటి లోతు తెలియక ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉన్నందున పిల్లలు ఎవరితో తిరుగుతున్నారు,ఎక్కడికి వెళ్తున్నారు అనేది గమనిస్తూ ఉండాలన్నారు.ముఖ్యంగా చిన్నారులకు గుడ్ టచ్ - బ్యాడ్ టచ్ గురించి అవగాహన కల్పించాలన్నారు.సెలవుల్లో పిల్లలను ఆటపాటలు,కథల పుస్తకాలు లేదా సమ్మర్ క్యాంపుల వైపు మళ్లించి వారి సమయాన్ని సద్వినియోగం చేయాలి.

**పోలీసులకు సహకరించండి :** జిల్లావ్యాప్తంగా పోలీసు నిఘాను పెంచామని,ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే డయల్ 100/112 లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని ఎస్పీ కోరారు.సైబర్ నేరగాళ్లపట్ల అప్రమత్తంగా ఉండాలని,బ్యాంక్ వివరాలు అడిగే కాల్స్ నమ్మవద్దని హెచ్చరించారు.ప్రయాణాల్లో ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ,హెల్మెట్ ధరించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ఏబిఎన్ కార్యాలయంపై దాడి హేయమైన చర్య

### - బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్



వేంపల్లి నేటి పత్రిక ప్రజాసీమ: ఏబిఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయంపై దాడి హేయమైన చర్య అని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ లోని ఏబిఎన్ ఆంధ్రజ్యోతి ఆఫీస్ పై వైసిపి నేతలు మూకుమ్మడిగా దాడి చేయడంపై ఆయన మంగళవారం విలేకరుల సమావేశంలో తీవ్రంగా ఖండించారు. అమరావతిపై తమ అరాచక వైఖరిని ప్రశ్నించినందుకు మీడియా గొంతు నొక్కాలని అనుకోవడం పిరికిపంద చర్య అని అభిప్రాయపడ్డారు. వైసిపి మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు రౌడీ మూకలను వెంటేసుకుని మీడియా సంస్థపై వెళ్లడం విష సంస్కృతికి పరాకాష్ట అని, ఐదేళ్ల పాటు అధికార బలంతో వేధించిన లొంగని ఆంధ్రజ్యోతి సంస్థను దాడులతో భయపెట్టాలని చూడటం అవివేకమన్నారు. సొంతంగా మీడియా సంస్థలను నడుపుతూ, మీడియాను అడ్డుపెట్టుకొని అనైతిక చర్యలకు పాల్పడుతున్న వైసిపి, తమను ప్రశ్నించిన ఏబిఎన్ ఆంధ్రజ్యోతిపై దాడులు ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ యువసేన ఆధ్వర్యంలో నిర్వహించిన 118 వ జన్మదిన వేడుకలు







(ప్రజా సీమ), ఏప్రిల్ 7(ముదినేపల్లి):మండలంలోని పెదపాలపర్రు గ్రామంలో బాబు జగ్జీవన్ రామ్ యువసేన అధ్యక్షతన నిర్వహించే జయంతోత్సవ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అయిన చల్లగుళ్ళ శోభనాద్రి చౌదరిని ఆహ్వానించగా వారి కోరికపై బాబు జగజీవన్ రామ్ జయంతి మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని జగజ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న యువతకు బాబు జగజ్జీవన్ రామ్ గురించి ఆయన చేసిన సేవల గురించి తెలియచేస్తూ భారతదేశ ఉపప్రధానిగా విశేషమైన సేవలను అందించి దేశ ప్రజలలో సుస్థిరమైన స్థానాన్ని సంపాదించుకొన్నారని,బాబూజగజ్జివన్ రామ్ ఉప ప్రధాని గా ప్రజాసేవ చేసారని,బాబు జగజ్జివన్ రామ్ జన్మించి నేటికీ 118 సంవత్సరాలు ఐనా నాటినుండి ఈ రోజు వరకు ప్రజల మనస్సులో కొలువైనారని,నేటి యువతకు కూడా మార్గదర్శకులు గానూ,చరిత్ర పుటల్లో సుస్థిర స్థానం సంపాదించిన మహోన్నత వ్యక్తి బాబూ జగజ్జీవన్ రామ్ ని ఆదర్శంగా తీసుకొని ఉన్నతంగా జీవించాలని,నీతి, న్యాయం,గా జీవిస్తూ జన్మనిచ్చిన తల్లిదండ్రులకు,గ్రామానికి,దేశానికి మంచి పేరు తీసుకురావాలని యువత అందరూ కూడా సత్ప్రవర్తనతో మెలగాలని కోరుకుంటున్నానన్నారు. అనంతరం బాబు జగజ్జీవన్ రామ్ జన్మదినాన్ని పురస్కరించుకుని జగజీవన్ రామ్ యువసేన ఆధ్వర్యంలో నిర్వహించిన అన్న సమారాధన కార్యక్రమంలో చల్లగుల్ల శోభనాద్రి చౌదరి పాల్గొని అందర్నీ ఆప్యాయతతో పేరు పేరునా పలకరిస్తూ వడ్డన చేశారు.

# అమరావతి రాజధానిగా అమోధించిందుకు మొక్కులు తీర్చుకొన్న డాక్టర్ మనోజ్



(ప్రజా సీమ), ఏప్రిల్ 7(ముదినేపల్లి):కేంద్రప్రభుత్వం ద్వారా ఆంధ్రప్రదేశ్ కు అమరావతిని రాజధాని గా చట్టాభద్రత కల్పించిన బి.జే.పీ.తెలుగు దేశం,జెనసేన కూటమి ప్రభుత్వానికి అమరావతి నిర్మాణం కోసం, రాజధాని కోసం భూములనిచ్చిన రైతులు,మహిళలు పాదయాత్ర ద్వారా బెజవాడ కనక దుర్గమ్మ తల్లి దర్శనానికి వెళ్తున్న వారికి అమరావతి బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి తన తండ్రికి తెలియచేసి వారికి పాదా పూజ చేసి,దుస్సాలువాలతో సన్మానం చేయాలని చెప్పగా, డాక్టర్ మనోజ్ అమరావతి రైతులుతొ కలసి అమరావతి బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి తరపున తండ్రి డాక్టర్ మనోజ్ అమరావతి రైతులుకి,మహిళలకి కాళ్ళు కడిగి,పాదపూజ చేసి శాలువాలతొ సన్మానం చేసి,అనంతరం అమరావతి రైతులు,మహిళలతో కలసి బెజవాడ ఇంద్రకిలాద్రి కొండపై కొలువున్న కొంగు బంగారు తల్లి కనక దుర్గమ్మ తల్లికి డాక్టర్ మనోజ్ నెత్తిపై పాలపొంగళ్ల తో కొండపై నడచి మొక్కులు చెల్లించుకొన్నారు.అనంతరం డాక్టర్ మనోజ్ మాట్లాడుతూ అమరావతి రైతులు,మహిళలు స్వచ్ఛందంగా భూములని ఇచ్చారని,వారు రాజధాని అమరావతి కోసం నిద్రాహారాలు మాని ధర్నాలు చేశారని,దుర్గమ్మ దయతో తొందరగా అమరావతి నిర్మాణం పూర్తి అవ్వాలని,ప్రతిఒక్కరూ రాజధాని నిర్మాణం కోసం 116 రూపాయలు విరాళం అందించాలని కోరారు

# జలధారతో కరువు జిల్లాకు నీటి భద్రత

## - రాష్ట్రానికి మార్గదర్శకంగా అన్నమయ్య జిల్లా
## - జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ కృషికి ఉపముఖ్యమంత్రి ప్రశంసలు






మదనపల్లె (ప్రజా సీమ) : జిల్లాలో నీటి భద్రత సాధనలో జలధార కార్యక్రమాన్ని అత్యంత విజయవంతంగా అమలు చేసిన అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ కృషిని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రశంసించారు. మంగళవారం విజయవాడలోని ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ అండ్ పంచాయతీ రాజ్ గ్రామీణ తాగునీటి సరఫరా వ్యవస్థల్లో ఉపరితల మరియు భూగర్భ జల వనరుల స్థిరత్వం (సోర్స్ సస్టైనబిలిటీ) అంశంపై నిర్వహించిన ఒకరోజు వర్క్‌షాప్‌లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సదస్సుకు అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ను ఉప ముఖ్యమంత్రి ప్రత్యేకంగా ఆహ్వానించడం జరిగింది. జిల్లాలో అమలు చేసిన జలధార ప్రాజెక్టుపై సదస్సులో కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించి అందరికీ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో అమలు చేసిన జలధార ప్రాజెక్టు రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. జలధార ద్వారా కరువు ప్రభావిత ప్రాంతమైన అన్నమయ్య జిల్లాలో నీటి వనరుల అభివృద్ధి సాధ్యమైందని,నీటి సంరక్షణలో విప్లవాత్మక మార్పు వచ్చిందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ప్రధానంగా కేవలం 5 నెలల్లోనే భూగర్భ జలాలు 8.59 మీటర్లు పెరగడం,962 మైనర్ ఇరిగేషన్ చెరువుల పునరుద్ధరణ,సుమారు 20,000 ఎకరాల భూభాగానికి నీటి రీచార్జ్,గ్రామీణ,పట్టణ ఆర్థిక వ్యవస్థపై సానుకూల ప్రభావం ఇవి జలధార విజయానికి నిదర్శనాలని పేర్కొన్నారు.

**కలెక్టర్‌కు ప్రత్యేక అభినందనలు**

ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ జలధార ప్రాజెక్టును అంకితభావంతో అమలు చేసి,కరువు జిల్లాను నీటి భద్రత దిశగా తీసుకెళ్లిన కలెక్టర్ నిశాంత్ కుమార్‌కు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ విజయాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయడానికి మార్గదర్శకంగా తీసుకోవాలని సూచించారు. అలాగే కార్యక్రమంలో పాల్గొన్న నిపుణులు,శాస్త్రవేత్తలు,ఇంజనీర్లు జలధార ప్రాజెక్టును బాగా స్టడీ చేసి రాష్ట్రవ్యాప్తంగా నీటి సంరక్షణ చర్యలు ప్రభావంతంగా అమలయ్యే విధంగా కృషి చేయాలని సూచించారు.

**జలధార అమలు – సమగ్ర ప్రణాళిక**

సదస్సులో కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో బేసిన్ ఆధారిత నీటి సంరక్షణ విధానాన్ని అనుసరించి,నదీ పరివాహక ప్రాంతాలను గుర్తించి,మిగులు నీటిని లోటు ప్రాంతాలకు మళ్లించే చర్యలు తీసుకున్నామని తెలిపారు. ప్రధానంగా పెన్నానది పరివాహక ప్రాంతం,చెయ్యేరు,పాపాగ్ని ఉపనదుల వినియోగం,49 ఉప పరివాహక ప్రాంతాల గుర్తింపు 532 కాస్కేడ్స్ ద్వారా 382 చెరువుల అనుసంధానం,962 ఎండిపోయిన చెరువుల పునరుద్ధరణ,ఉపాధి హామీ పథకం ద్వారా విస్తృత పనులు తదితర చర్యల వల్ల వృథాగా పోయే నీటిని సమర్థంగా వినియోగించగలిగామని వివరించారు. వేల కోట్ల వ్యయం అవసరమయ్యే భారీ నీటిపారుదల ప్రాజెక్టులకు బదులుగా,అందుబాటులో ఉన్న వనరులతోనే 3-4 టీఎంసీల నీటిని వినియోగంలోకి తీసుకురాగలిగామని కలెక్టర్ తెలిపారు. ఈ అవగాహన సదస్సులో జల వనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి,ఇంజనీర్లు,శాస్త్రవేత్తలు,ప్రొఫెసర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మన ఊరు మనజెండా కార్యక్రమం గ్రాండ్ సక్సెస్







(ప్రజా సీమ) ఏప్రిల్ 7(ముదినేపల్లి):కేంద్ర బి.జే.పీ.పార్టీ ఆదేశానుసారం ప్రధాని మోడీ పిలుపు మేరకు మన ఊరు మన జెండా కార్యక్రమాన్ని కైకలూరు నియోజక వర్గ ఏం.ఎల్.ఏ.కామినేని శ్రీనివాస్ ఆదేశానుసారం ఏలూరు జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కోటప్రోలు కృష్ణ అధ్యక్షతన మండలం లోని పెయ్యేరు గ్రామంలోని వై.ఎస్.అర్.కాలనిలొని నేషనల్ హైవే రహదారి బస్టాండ్ ప్రక్కన బి.జే.పీ. పార్టీ జెండా స్తూపాన్ని నిర్మించి బి.జే.పీ.పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగానూ ముఖ్య అతిధులుగా రాష్ట్ర ఉపాధ్యక్షులు గారపాటి సీతారామాంజనేయులు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మట్టా ప్రసాద్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నేటి కృష్ణ ప్రసాద్,జిల్లా అధ్యక్షులు విక్రమ్ కిషోర్,జిల్లా ప్రధాన కార్యదర్శి నగరపాటి సత్యన్నారాయణలు పాల్గొని బి.జే.పీ.పార్టీ జండా పతాక ఆవిష్కర్ణ కార్యక్రమం నిర్వహించి, సభా ప్రాంగణంలో భారతీయ జనతా పార్టీ అవర్భవించి 47వ సంవత్సరం లోకి అడుగు పెట్టిందని,ప్రజలకు మేలుచేసే అనేక పథకాలు భారత దేశ పౌరులందరికి కుల,మతాలకు అతీతంగా అందిస్తోందని, మన ఊరు, మనజెండా కార్యక్రమం దేశంలోని అన్ని గ్రామాలలొనూ,ఏర్పాటు చేస్తారని, క్యూ.అర్.కోడ్ లను ప్రతి జెండా స్తూపానికి ఇస్తారని,బి.జే.పి.పార్టీ ద్వారా అన్ని గ్రామాలలొ కేంద్ర ప్రభుతం ద్వారా ఇచ్చిన నిధులు,పథకాలు ప్రతి ఒక్కరికి తెలిసేలా క్యూ.అర్.కోడ్.ద్వారా తెలుసుకొనటానికి, పథకాలులో అవక,తవకలు,జరగకుండా,దేశ ప్రజలందరికి తెలియ చేసేలా,వారి,వారి గ్రామంలో మన ఊరు మన జెండా ముఖ్య ఉద్దేశం అని అన్నారు. ప్రపంచ దేశాలలో ఎక్కడా లేని విధంగా భారత దేశంలోని ప్రతి పౌరుడికి బి.జే.పీ. పార్టీ క్రమశిక్షణ,నిబద్ధతతొ కూడిన ప్రజాస్వామ్య బద్దంగా ప్రజాక్షేమం కోసం ఇప్పటి వరకూ ఏ ప్రభుత్వం చేయలేని, వివిధ రకముల సంక్షేమ పథకాలు అందిస్తున్నదని,దేశ ప్రజల ఆనందం కోసం పనిచేసే ఏకైక ప్రభుత్వం బి.జే.పీ.పార్టీ ప్రభుత్వం అన్నారు. మండల అధ్యక్షురాలు సత్యవోలు నాగలక్షి, ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మొవ్వ ఫణింద్ర,బోయిడి సురేష్,కీర్తి రాంప్రసాద్,చిట్టూరి రవీంద్ర,రెడ్డి నాగలక్ష్మి,కొల్లిపర నాగరాజు,మణికంఠ,మేలిమి చిట్టిబాబు,పసుపులేటి నరసింహా రావు,నీలం మల్లేశ్వరరావు,చిట్టూరి ప్రసాద్, నాంచారయ్య, నియోజకవర్గ బిజెపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

# డీ.ఎన్.అర్.వ్యాఖ్యలను ఖండించిన ఎన్.డీ.ఏ. నాయకులు



(ప్రజా సీమ) ఏప్రిల్ 7(ముదినేపల్లి):సింగరాయపాలెంలో జరిగిన సభలో ప్రస్తుత ఏం.ఎల్.ఏ.కామినేని శ్రీనివాస్ పై,ఎన్.డీ.ఏ.కూటమి నాయకులపై లేని పోని నిందలని మోపి అసత్య ప్రచారం చేస్తూ, రాక్షస ఆనందాన్ని పొందుతూ,గత ప్రభుత్వం లో ఏం.ఎల్.ఏ.గా ఎవిధమైన అభివృద్ధి చేయకుండా, నీ ఇష్టం వచ్చినట్టుగా రాక్షస పాలన చేసి,నియోజక వర్గం అభివృద్ధి చేయకుండా, రహదారులు మరమత్తులు చేయించకుండా స్వలాభాపేక్షతో ఎన్నో అక్రమాలకు పాల్పడిన నీ వికృత చేష్టలకు ప్రజలు విసిగి,నిన్ను రాజకీయానికి దూరం చేసి,ప్రజలు కూటమి ప్రభుత్వానికి మద్దత్తునిచ్చి ఆఖండ మెజారిటీ తో కామినేని శ్రీనివాస్ ని గెలిపించారని, ఏం.ఎల్.ఏ.గా కామినేని చేస్తున్న నియోజక వర్గాల అభివృద్ధి చూసి ఓర్వలేక రోడ్డెక్కి ప్రజలను మభ్య పెట్టాలని నీవు ఆరోపణలు నిరాదారమైనవని,నీవు ఏం.ఎల్.ఏ.గా పనిచేసిన కాలంలో ఎంతో మంది పేద ప్రజల కడుపుకొట్టి వారి ఉసురు పోసుకున్నావని, రాజకీయం గా ఎన్.డీ.ఏ. కూటమి పై నీవు చేస్తున్న అసత్య ప్రచార బురద జల్లిన ప్రజలు నమ్మరని,నీవు ఏం.ఎల్.ఏ.గా ప్రజలకు న్యాయం చెయ్యాలిసిన అధికారులని భయ,భ్రాంతులకు గురిచేసి, నియంత రాక్షస పాలనకు ప్రజలు ఓటు ద్వారా బుద్ధి చెప్పినా కూడా ఓడిపోయామన్న చీకు,చింత లేకుండా నువ్వు చేస్తున్న నిరాధారమైన అసత్య ప్రచారం చేస్తే రాబోయే ఎన్నికలలో కూడ నీకు డిపాజిట్లు కూడా రాకుండా ప్రజలు తగిన బుద్ధి చెపుతారని, నీలా విచక్షణ కోల్పోయి,చిల్లర వ్యాఖ్యలు కూటమి నాయకులు,కార్యకర్తలు చేయరని ఇప్పటికైనా పెద్దరికంగా వ్యవహరించి ప్రజలకు సేవ చేసినా కూడా నిన్న ప్రజలు నమ్మరని రానున్న రోజులలో ఎన్.డీ.ఏ.కూటమి ప్రభుత్వం కి మద్దత్తుతో ప్రజలు నీకు డిపాజిట్లు కూడా రాకుండా తగిన బుద్ధి చెపుతారని మీడియా ద్వారా తెలియచేసారు ఈ కార్యక్రమం లో సింగరాయపాలెం సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ బొంగు రవికుమార్,లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చైర్మన్ బూరుబొయిన బాలాజీ,సింగరాయపాలెం మాజీ సర్పంచ్ పంతగాని సురేష్, సింగరాయపాలెం టి.డి.పి. నాయకులు చేబొయిన శివప్రసాద్, పేరూరు టి.డి.పి. నాయకులు కారుమూరు మురళి, పేరూరు మాజీ సర్పంచ్ లక్ష్మణ, ఈశ్వర్ సత్యనారాయణ, మహేష్, చినపాలపర్రు గ్రామ టి.డి.పి. అధ్యక్షులు గాలి బాబు, చిట్టిబాబు, పెద్దపాలపర్రు గ్రామ మాజీ సర్పంచ్ గంటా రాకేష్ కుమార్, మాజీ ఉపసర్పంచ్ గన్నమనేని వెంకటేశ్వరరావు, గ్రామ నాయకులు గన్నమనేని శివ, పల్లపోతు శ్రీనివాసరావు, బొప్పన నాగ శ్రీనివాసరావు, చల్లగుళ్ళ రమణ, లింగం శ్రీనివాసరావు, కొర్రపాటి ప్రవీణ్ ,కోడూరు వాసు, వడాలి టి.డి.పి. నాయకులు వెలమల వెంకట నాగరాజు, టి.డి.పి. నాయకులు వీరమల్లు చంటి, దాకరం జనసేన నాయకులు వేములపల్లి రాజేష్, కాకరవాడ టి.డి.పి.నాయకులు అడుసుమిల్లి సురేష్, మండలంలోని ఎన్డీ.ఏ. కూటమి నాయకులు మరియు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# రాజధాని అమరావతి 2026 బెస్ట్ విలేకరి గా వీర్రాజు - ఎఫ్ ఆర్టీఐ



(ప్రజా సీమ) తుళ్లూరు,ఏప్రిల్ 7: ఏపీ రాజధాని అమరావతి 2026 ఏడాదికి బెస్ట్ విలేకరి గా ప్రకటిస్తున్నట్లు ఫోరమ్ ఫర్ ఆర్టీఐ రాజధాని కమిటీ తెలిపింది. సూర్య దినపత్రిక లో తుళ్లూరు మండల విలేకరిగా చేస్తూ నీతి నిజాయితీ గా వార్త లు రాస్తూ ప్రజల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వానికి వార్తల ద్వారా తెలియ జేస్తూ మంచి పేరు సాధించారు. ధనం కోసం ఆశించకుండా క్రొవ్వొత్తి లా కరిగి పోతూ ప్రజల పక్షాన నిలిచిన చింకా వీర్రాజు అవార్డు ప్రకటిస్తున్నట్లు కమిటీ తెలిపింది. ఈ మేరకు అమరావతి కమిటీ అధ్యక్షు లు కొమ్మినేని వరలక్ష్మి మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. అమరావతి సలహా దారులు ఆలూరి ఉమామహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి రెహమాన్, యూత్ కమిటీ అధ్యక్షులు పాలకాయల సైదులు,గుంటూరు జిల్లా మహిళా అధ్యక్షులు మేకల రమాదేవి ఎంపికలో పాల్గొన్నారు. ఎఫ్ ఆర్టీఐ మీటింగులో మెమెంటో శాలువాతో వీర్రాజు ను సత్కరించ నున్నట్లు వరలక్ష్మి తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ సర్దార్ భాష ఆధ్వర్యంలో త్వరలో ఆర్టీఐ మీటింగ్ నిర్వహిస్తామని తెలిపారు.

# మున్సిపాలిటీలో పారిశుద్ధ్యంపై ఎమ్మెల్యే ఇంటూరి అసంతృప్తి

- పర్యవేక్షణ సరిగాలేదని అధికారులపై ఆగ్రహం
- మున్సిపల్ కార్యాలయంలో శానిటేషన్ పై సమీక్ష చేసిన ఎమ్మెల్యే
- ఇకనుంచి ఉదయాన్నే వార్డుల్లో పర్యటిస్తా - నాగేశ్వరరావు
- తీరు మారకపోతే చర్యలు తీసుకుంటానని హెచ్చరిక




కందుకూరు, ఏప్రిల్ 7(ప్రజా సీమ) :కందు కూరు మున్సిపాలిటీ పరిధిలో శానిటేషన్ విభాగం పనితీరు సరిగాలేదని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పారిశుద్ధ్య సిబ్బందిపై పర్యవేక్షణ కూడా సరిగా లేదన్నారు. మంగళ వారం మున్సిపల్ కార్యాలయానికి ఆకస్మికంగా వెళ్లిన ఎమ్మెల్యే నాగేశ్వరరావుకమిషనర్ అనూషతోపాటు శానిటేషన్ సూపర్వైజర్లు, మేస్త్రిలతో సమీక్ష చేశారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీలో పారిశుద్ధ్యం సరిగాలేదంటూ ప్రజల నుంచి ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నా యని ఎమ్మెల్యే నాగేశ్వరరావు పేర్కొన్నారు. కొన్నిచోట్ల రోజుల తరబడి కాలువల్లో చెత్తను క్లియర్ చేయడం లేదని, మరికొన్నిచోట్ల తూతూమంత్రంగా పనిచేస్తుండ డం వల్ల దుర్వాసన వస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్కడెక్కడ అలాంటి పరిస్థితి ఉందో, వార్డుల వారీగా ఆయన వివరించారు. కమిషనర్ ఒక్కరే సక్రమంగా పనిచేస్తే సరిపోదని, సిబ్బంది మొత్తం బాధ్యతతో పనిచేసినప్పుడే శుభ్రమైన వాతావరణం ఏర్పడి ప్రజల హర్షిస్తారని ఎమ్మెల్యే తెలిపారు.

# ఘనంగా శ్రీకృష్ణ చైతన్య ఫార్మసీ,నర్సింగ్ కళాశాల వార్షికోత్సవం

**- స్పష్టమైన ప్రణాళిక,క్రమశిక్షణతో విద్యార్థులు ముందుకు సాగాలి**

**- బిజెపి సీనియర్ నాయకులు చల్లపల్లి నరసింహ రెడ్డి సూచనలు**







మదనపల్లె (ప్రజా సీమ) : సమాజ ఆరోగ్య రక్షణ రంగంలో ఫార్మసీ నర్సింగ్ విద్యార్థులదే కీలక పాత్రఅని బిజెపి పార్టీ సీనియర్ నాయకులు చల్లపల్లి నరసింహ రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం మదనపల్లె రూరల్ మండలం,నిమ్మనపల్లి రోడ్డులో గల శ్రీకృష్ణ చైతన్య ఫార్మసీ నర్సింగ్ కళాశాల 23వ వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి.కళాశాల కరస్పాండెంట్ బి.శశివర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో కళాశాల వ్యవస్థాపక అధ్యక్షులు మరియు డైరెక్టర్ బి.కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా బీజేపీ సీనియర్ నాయకులు చల్లపల్లె నరసింహా రెడ్డి,విజయభారతి విద్యాసంస్థ చైర్మన్ డాక్టర్ ఎన్ సేతు,బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి యల్లంపల్లె ప్రశాంత్,బిజెపి నాయకులు డాక్టర్ అజ్మతుల్లా ఖాన్,ఆకుల కృష్ణమూర్తి,ఎస్.రామ్మోహన్,బర్నేపల్లి రవి కుమార్,శ్రీకృష్ణ చైతన్య కళాశాలల అధ్యక్షురాలు బి.శ్యామలమ్మ,కళాశాల ప్రిన్సిపాల్స్ డా.అక్మల్ అలీ బేగ్,ఆర్.జయంతిలు హాజరయ్యారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి చల్లపల్లి నరసింహారెడ్డి మాట్లాడుతూ క్రమశిక్షణతో విద్యార్థులు రాణిస్తే మంచి భవిష్యత్తును చేరు కోవడానికి పుష్కలంగా అవకాశాలు ఉంటాయన్నారు.వైద్య వృత్తి అనేది కేవలం సంపాదన కోసం కాకుండా,సేవ కోసం ఉండాలని ఆకాంక్షించారు.ఫార్మసీ, నర్సింగ్ విద్యార్థులు సమాజంలో అత్యంత గౌరవప్రదమైన వృత్తుల్లో ఉన్నారని,రోగుల పట్ల కరుణ,సహనం కలిగి ఉండాలని సూచించారు. క్రమ శిక్షణతో కూడిన విద్యే ఉన్నత శిఖరాలకు చేరుస్తుందని నొక్కి చెప్పారు.అనంతరం డాక్టర్ ఎన్.సేతు మాట్లాడుతూ విద్యార్థులు వృత్తి ధర్మాన్ని వీడకుండా,మానవతా దృక్పథంతో బాధితులకు సేవ చేయడమే నిజమైన విజయమని దిశానిర్దేశం చేశారు క్రమశిక్షణే నైతిక విజయమన్నారు.కళాశాల వ్యవస్థాపక అధ్యక్షులు మరియు డైరెక్టర్ బి.కృష్ణారెడ్డి మాట్లాడుతూ రెండు దశాబ్దాల ప్రస్థానంలో కళాశాల ప్రారంభించిన నాటి నుండి నేటి వరకు వేలాది మంది విద్యార్థులను నిష్ణాతులైన ఫార్మసిస్టులుగా,నర్సులుగా తీర్చిదిద్దడం తమకు ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు.ఫార్మసీ,నర్సింగ్ అనేవి కేవలం కోర్సులు మాత్రమే కావని,అవి ప్రాణాలను కాపాడే పవిత్రమైన వృత్తులని విద్యార్థులకు గుర్తు చేశారు.ప్రతి విద్యార్థి చదువు పూర్తిచేసుకుని బాహ్య ప్రపంచంలో అడుగుపెట్టిన అనంతరం ఎంచుకున్న లక్ష్యాన్ని చేరుకునే వరకు వెనకడుగు వేయకుండా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.స్పష్టమైన ప్రణాళికలు,క్రమశిక్షణతో ముందుకు సాగితే అసాధారణ ఫలితాలు సాధిస్తారనడంలో అతిశ యోక్తి లేదని పేర్కొన్నారు.కరస్పాండెంట్ శశివర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఫార్మసీ మరియు నర్సింగ్ రంగాలలో ఉన్నత లక్ష్యంతో చదువు పూర్తి చేసుకున్న వారు సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షించారు.భవిష్యత్తులో ఆరోగ్య రంగానికి మీ సేవలు ఎంతో అవసరం ఉందని గుర్తుచేశారు.కళాశాల ప్రెసిడెంట్ శ్యామలమ్మ మాట్లాడుతూ మహిళా సాధికార తకు,సేవా రంగానికి విద్యార్థులు దిక్సూచి కావాలని ఆకాంక్షించారు.అనంతరం కళాశాలలో గతంలో నిర్వహించిన క్రికెట్,వాలీబాల్,కబడ్డీ, స్కిప్పింగ్,రన్నింగ్,చెస్,క్యారమ్స్ తదితర క్రీడలు,ఆటల పోటీలలో విన్నర్స్,రన్నర్లకు ట్రోఫీలు,మెడల్స్ బహుకరించారు.విద్యార్థుల కేరింతలు నడుమ నృత్య,సాంస్కృతిక కార్యక్రమాలతో కళాశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.ఈ కార్యక్రమంలో కళాశాల కోశాధికారి బి.విష్ణువర్ధన్ రెడ్డి,విద్యార్థులు,సిబ్బంది పాల్గొన్నారు.

# విమర్శలకు పనులతోనే సమాధానం ఇచ్చిన సర్పంచ్

**అభివృద్ధి, సంక్షేమానికి మారుపేరు -- తాటిపర్తి వనజ.!**





సింగరాయకొండ, ఏప్రిల్ 7 (ప్రజా సీమ) : ప్రకాశం జిల్లా సింగరాయకొండ గ్రామపంచాయతీ అభివృద్ధి పథంలో ముందుకు సాగడంలో సర్పంచ్ తాటిపర్తి వనజ కీలక పాత్ర పోషించారు. సర్పంచ్గా బాధ్య తలు చేపట్టినప్పటి నుంచి గ్రామ ప్రజల సమస్యలను సమగ్రంగా అర్థం చేసుకుని, వాటి పరిష్కారానికి కట్టుబడి పనిచేశారు. తన పదవీకాలంలో గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధికి విశేష ప్రాధాన్యత ఇచ్చారు. ముఖ్యంగా రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, తాగునీటి సదుపాయాల విస్తరణ, వీధి దీపాల ఏర్పాటు వంటి పనులను ప్రణాళికాబద్ధంగా అమలు చేసి గ్రామానికి కొత్త రూపాన్ని తీసుకువచ్చారు. పేదల సంక్షేమం ఆమె పనితీరులో ప్రధాన లక్షణంగా నిలిచింది. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేయడంతో పాటు, మహిళల అభివృద్ధి, యువతకు అవకాశాల కల్పనలో కూడా ముందుండి పనిచేశారు. ప్రజలతో నిత్యం మమేకమై వారి సమస్యలకు తక్షణ స్పందన ఇవ్వడం ద్వారా ఆమె ప్రజల విశ్వాసాన్ని గెలుచుకున్నారు. అయితే, తనపై వచ్చిన విమర్శలను ఆమె పట్టించుకోకుండా, పనులతోనే సమాధానం ఇచ్చారు. వ్యక్తిగత విమర్శలకు దిగకుండా అభివృద్ధి పనులపై దృష్టి సారించడం ద్వారా నాయకత్వంలో ప్రత్యేకతను చూపించారు. పారదర్శకత, నిజాయితీ, సేవా భావంతో పని చేయడం వలన గ్రామ ప్రజల మద్దతు మరింత బలపడింది. ఈరోజు సింగరాయకొండలో కనిపిస్తున్న అభివృద్ధి, గ్రామ ప్రజల్లో ఉన్న నమ్మకం---ఖశ్రీశ్రీ ఇవన్నీ తాటిపర్తి వనజ చేసిన కృషికి నిదర్శనంగా నిలుస్తున్నాయి. అభివృద్ధి, సంక్షేమానికి మారుపేరుగా నిలిచిన ఆమె నాయకత్వం గ్రామ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపోతుందని గ్రామస్థులు అభిప్రాయపడుతున్నారు.

# 16,17,18తేదీలలో జరిగే 17వ ఉరుసు గ్రంథ మహోత్సవాలను జయప్రదం చేయండి

**-రాష్ట్ర లిమ్రా యూత్ ఆర్గనైజషన్ చైర్మన్ అసిఫ్ పాషా**



(ప్రజా సీమ) పెదకాకాని, ఏప్రిల్ 7: పెదకాకాని లోని కరీముల్లా బాబా నిషాని వ్యవస్థాపకులు పఠాన్ మహబూబ్ సుభాని ఆధ్వర్యంలో కరీముల్లా బాబా 17వ ఉరుసు గ్రంథ మహోత్సవాలు ఈనెల 16,17,18వ తేదీలలో మూడు రోజుల పాటు జరుగుతాయని రాష్ట్ర లిమ్రా యూత్ ఆర్గనైజేషన్ చైర్మన్ ఎండి. అసిఫ్ పాషా తెలిపారు.16వ తేదీ గురువారం రాత్రి కంబల్ ఫాతేఫా, 17వ తేదీన గంధం మహోత్సవం , 18వ తేదీన దీపారాధన జరుగుతుందన్నారు. మూడు రోజుల పాటు జరిగే మహోత్సవాలల్లో అసిఫ్ అండ్ బ్రదర్స్ ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు.అందరు మహోత్సవాల్లో పాల్గొని జయప్రదం చేయాలనీ విజ్ఞప్తి చేశారు.

# రైల్వే ప్రాజెక్టులు, భూసేకరణ, జాతీయ రహదారులు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ డా,, ఎస్. వెంకటేశ్వర్**




తిరుపతి, (ప్రజా సీమ) ఏప్రిల్ 7: రైల్వే ప్రాజెక్ట్ పనులు,శ్రీ సిటీ ఫేస్ -2, ఎల్ జి ఫేస్-2, కొల్లాడం, ఇరుగుళం, పెద్దేటిపాకం, రాళ్లకుప్పం, స్పేస్ సిటీ ఫేస్ 1, 2,3,4, నాయుడుపేట ఫేస్ 2, వానెల్లూరు, పాగలి, జాతీయ రహదారులు, వైజాగ్ చెన్నై కారిడార్పైపు లైన్ పనులు,ఏ డీబి రోడ్డులు, దుగ్గరాజపట్నం పనులు, కృష్ణపట్నం పోర్ట్, రైల్వే ప్రాజెక్ట్ పనులు, ఏపీఐఐసీ సంబంధించి శ్రీ సిటీలోని ఎల్జి కంపెనీకి సంబంధించి పలు భూ సంబంధిత పెండింగ్ నిర్మాణ పనులపై సమీక్షా పలు భూ సంబంధిత పెండింగ్ నిర్మాణ పనులను ప్రణాళిక భద్దంగా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు తో కలసి జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని మిని సమావేశ మందిరంలో రైల్వే ప్రాజెక్ట్ పనులు,జాతీయ రహదారులు, వైజాగ్ చెన్నై కారిడార్ పైప్ లైన్ పనులు, ఏపీఐఐసీ సంబంధించి దుగ్గరాజపట్నం పనులు, శ్రీ సిటీ ఫేస్ -2, ఎల్ జి ఫేస్-2,స్పేస్ సిటీ ఫేస్ 1, 2,3,4, నాయుడుపేట ఫేస్ 2, వానెల్లూరు, పాగలి, అంశాలు సంబంధించిన పలు భూ సంబంధిత పెండింగ్ అంశాలు, ఏ డీబి రోడ్డులపై నిర్మాణ పురోగతి పనులపై జిల్లా కలెక్టర్ వర్చువల్ విధానంలో తిరుపతి, నెల్లూరు , చెన్నై నేషనల్ హైవే పి డి లు, రైల్వే ప్రాజెక్టు అధికారి వామన మూర్తి, సదరన్ రైల్వే అధికారులు తిరుపతి,నెల్లూరు ఏపీఐఐసీ జోనల్ మేనేజర్లు విజయ్ భరత్ రెడ్డి, ఎల్. శివకుమార్, ఈ ఈ ఇరిగేషన్ సంబంధిత మండలాల తహసీల్దార్లు, కాంట్రాక్టర్లు,తదితర సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... శ్రీ సిటీ ఫేజ్ -2, ఏ పి ఐ ఐ సి లోని ఎల్ జి ఫేజ్ -1,2, 3 కొల్లాడం, ఇరుగుళం,పెద్దేటిపాకం,రాళ్లకుప్పం, శ్రీ సిటీ ఫేజ్ -1, 2,3,4, నాయుడుపేట ఫేస్ 2, వానెల్లూరు, పాగలి, , ప్రాజెక్టు లకు సంబందించిన పెండింగ్ భూసేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రాజెక్టు లకు సంబందించిన పెండింగ్ కోర్టు కేసులను కూడా త్వరగా పరిస్కారం అయ్యేలా చూడాలన్నారు. వెబ్ ల్యాండ్ పై వున్న సమస్యలను సత్వరమే పరిస్కారం చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. తిరుపతి జిల్లాలో జాతీయ రహదారుల అభివృద్ధి కొరకు చేపడుతున్న జాతీయ రహదారుల నిర్మాణ పనులు, వైజాగ్ చెన్నై కారిడార్ పైపు లైను పనులు, రైల్వే ప్రాజెక్ట్స్ పనులు పురోగతిలో ఉన్న పనులపై నడికుడి - శ్రీకాళహస్తి, ఏర్పేడు - పూడి, గుమ్మడి పూండి-గూడూరు, గూడూరు-రేణిగుంట, తిరుపతి - కాట్పడి అర్కొనం - రేణిగుంట, సంబంధించిన రైల్వే ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలన్నారు. ఆరు లైన్ల రహదారులు నిర్మాణం, నాయుడుపేట-రేణిగుంట, , రేణిగుంట- కడప రేణిగుంట నుండి చెన్నై రహదారుల పనులు పూర్తి చేయాలని భూ సేకరణకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. ప్యాకేజీ 2,3,4 జాతీయ రహదారి పనులు సాగరమాల కింద చేపట్టిన వాటిని పెండింగ్ లేకుండా రెవెన్యూ డివిజనల్ అధికారులు నేషనల్ హైవే అధికారులతో సమన్వయంతో చేసుకొని నాణ్యత తో పనులు పూర్తి కావాలని అన్నారు. ఎయిర్పోర్ట్, ఇస్సేర్, కరకంబాడి, ఎమ్ ఐ జి లే అవుట్ తిమ్మాజికండ్రిగ, పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆర్డీఓలను ఆదేశించారు. అలాగే ఆర్ అండ్ బి , పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, ఇరిగేషన్ ఫారెస్ట్, జల వనరుల శాఖ అధికారులు అందరూ కలసి సమన్వయంతో పెండింగ్ పనులను నిర్దేశించిన గడువు లోపల పూర్తి చేయాలన్నారు. ఏపీఐఐసీ ప్యాకేజీ 5, ఎడిబి రోడ్లు పనులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు, తిరుపతి,శ్రీకాళహస్తి సూళ్లూరుపేట ఆర్డీఓలు, రామ్మోహన్, భానుప్రకాష్ రెడ్డి, దేవేంద్ర రెడ్డి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు భరత్ నాయక్, అనురాధ , తదితరులు పాల్గొన్నారు.

# వేసవి సెలవుల్లో సరదా కోసం ఈతకు వెళ్లి ప్రాణాల మీదకు తెచ్చుకోకండి

**- ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ వి.హర్షవర్ధన్ రాజు,ఐపీఎస్**

**- పిల్లలు ఈతకు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని కోరిన జిల్లా ఎస్పీ**




ఒంగోలు,(ప్రజా సీమ) ఏప్రిల్ 7 : పరీక్షలు ముగిసి వేసవి సెలవులు ప్రారంభమవుతున్న నేపథ్యంలో విద్యార్థులు, చిన్నారుల భద్రతపై తల్లిదం డ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని మంగళవారం ఒక ప్రకటనలో జిల్లా ఎస్పీ గారు కోరారు. సరదా కోసం పిల్లలు, యువకులు గ్రామాలు, పట్టణాల శివార్లలోని కుంటలు, చెరువులు, కాలువలు, బావుల వద్దకు లేదా ఈతకు వెళ్లకుండా జాగ్రత్తపడాలని సూచించారు. గతంలో ఇలాంటి ప్రమాదకర జలాశయాల్లోకి వెళ్లి పలువురు మృత్యువాత పడి కుటుంబాలకు తీరని విషాదం మిగిల్చిన సంఘటనలు ఉన్నాయని ఎస్పీ గారు ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తల్లిదండ్రులు నిరంతరం నిఘా ఉంచాలని కోరారు. ఈతకు వెళ్లే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే సరదాగా వెళ్లిన పిల్లలు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని జిల్లా ఎస్పీ గారు హెచ్చరించారు. వేసవి సెలవుల్లో పిల్లలు ఎక్కడికి వెళు న్నారో తల్లిదండ్రులు గమనిస్తూ, వారు ఈతకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఈత రాకపోతే కలిగే ప్రమాదాల గురించి చిన్నారులకు అవగాహన కల్పించాలని సూచించారు. జలాశయాలు, బావులు, కాలువలు, చెరువులు, కుంటల్లో ఈత కొట్టేముందు, ఈత తెలిసిన వారు కూడా నీటి లోతును కర్రల సాయంతో ముందుగా పరిశీలించుకోవాలన్నారు. నీటి ప్రవాహ వేగం ఎక్కువగా ఉంటే ఈతకు వెళ్లకూడదని, విహారయాత్రలు లేదా తీర్థయాత్రలకు వెళ్లినప్పుడు లోతు తక్కువగా ఉన్న ప్రదేశాల్లోనే స్నానం చేయాలని, లోపలికి వెళ్లరాదని, ఈత రాకపోయినా స్నేహితులు బలవంతం చేయకూడదని స్పష్టం చేశారు.జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో చెరువులు, కొలనులు, జలపాతాలు, నీటి కుంటలు, ఏరుల వద్దకు ఎవరూ ఈతకు వెళ్లకుండా పోలీసులు ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ గారు ఆదేశించారు.

దినపత్రిక PRGI Regd. No : APTEL/26/A0819
ప్రజాసీమ
జాతీయ తెలుగు దినపత్రిక


# ఆరోగ్యం



## ఎండాకాలంలో కూల్ వాటర్ తాగితే చనిపోతారా?

### వైద్యులు ఏం చెప్పారంటే?

మనిషికి నీరు అనేది చాలా ముఖ్యం. అన్నం తినకుండా అయినా మనిషి జీవించగలడేమో కానీ, నీరు తాగకుండా మాత్రం జీవించలేడు. సరైన సమయానికి, సరైన మొత్తంలో నీరు తాగితేనే మనం ఆరోగ్యంగా ఉండగలం. నీరు తాగడంలో ప్రతి వ్యక్తికి ఒక్కో రకమైన విధానం ఉంటుంది. కొంతమంది గోరువెచ్చని నీరు తాగుతారు, మరికొందరు వేడి నీరు తాగడం ఇష్టపడతారు, ఇంకొంతమంది ఐస్ నీరు తీసుకోవడం ఉత్తమంగా భావిస్తారు. అయితే చల్లటి నీరు తాగడం వలన మనిషి చనిపోతాడని పలు కథనాలు వినపడుతున్నాయి. వారు చల్లటి నీరు శరీరానికి హానికరం అని పేర్కొంటున్నారు. ఇంతకీ చల్లటి నీరు తాగడం అనేది నిజంగా హానికరమా? చల్లటి నీరు తాగడం వలన ఎలాంటి సమస్యలు వస్తాయనేది ఇక్కడ తెలుసుకుందాం. చల్లటి నీరు తాగడం వలన ఎలాంటి సమస్యలు వస్తాయి? వైద్యుల ప్రకారం, కొన్ని సందర్భాల్లో చల్లటి నీరు తాగడం వలన కొన్ని సమస్యలు వస్తాయని చెబుతున్నారు. అయితే చల్లటి నీరు తాగడం వల్ల ఒక వ్యక్తి చనిపోవడం అనేది చాలా తక్కువ, అరుదైన సందర్భాల్లో జరుగుతుందని పేర్కొన్నారు. చల్లటి నీరు ఎక్కువగా తాగడం వల్ల శరీర ఉష్ణోగ్రత తగ్గుతుంది, ఇది అల్పోష్ణస్థితి మరియు షాక్‌ను కలిగించే అవకాశం ఉంటుంది. అందుకే గుండె జబ్బులతో బాధపడే వ్యక్తులకు చల్లటి నీరు తీసుకోవడం మంచిది కాదని వైద్యులు సూచిస్తున్నారు. అలాగే, చల్లటి నీరు తాగడం వలన కడుపులో అసౌకర్యం, వాంతులు లేదా జీర్ణశయ సంబంధిత సమస్యలు కూడా ఏర్పడతాయని వారు పేర్కొంటున్నారు.

ఇతర వైద్యులు కూడా గది ఉష్ణోగ్రత వద్ద ఉండే నీరు లేదా, కొద్దిగా చల్లటి నీరే తాగాలని సూచిస్తున్నారు. శారీరక శ్రమ చేసిన తరువాత చల్లటి నీరు తాగడం అనేది అత్యంత ప్రమాదకరమని, దానిని కచ్చితంగా మానేయాలని సూచిస్తున్నారు. చల్లటి నీరు తాగిన తర్వాత, మీకు అసౌకర్యం లేదా ఛాతిలో నొప్పి ఉన్నట్లు అనిపిస్తే, వెంటనే వైద్యుడిని సంప్రదించి సలహా తీసుకోవాలని సూచిస్తున్నారు.

## చికెన్ కందిపప్పు



మీరు ఇప్పటి వరకు ఎన్నో రకాల పప్పులు తిని ఉంటారు. అలాగే ఎన్నో రకాల చికెన్ వంటకాలు కూడా తిని ఉంటారు. చికెన్, పప్పు అంటే ఇష్టం ఉందని తెలుగు వాడు ఉండడంటే నమ్మశక్యం కాదు. కానీ మీరెప్పుడైనా చికెన్ పప్పు తిన్నారా? మన పూర్వికులు గతంలో దీనిని ఎక్కువగా చేసుకుని తినేవారట. దీనిని చేసుకోవడం చాలా సులభం. రుచి మాత్రం మీరు ఊహించినదానికంటే అద్భుతంగా ఉంటుంది. ఈ చికెన్ పప్పును ఎలా చేసుకోవాలి? దానికి కావాల్సిన పదార్థాలు ఏంటి? అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం.

**చికెన్ పప్పు తయారీకి కావాల్సిన పదార్థాలు**

ఒక కప్పు కందిపప్పు అరకిలో చికెన్ అర టీస్పూన్ ఆవాలు అరటీస్పూన్ జీలకర్ర రెండు ఉల్లిపాయలు ఒక పెద్ద టమాటో 50%ఎశ్రీ% నూనె మూడు పచ్చిమిర్చి కరివేపాకు ఒక టీస్పూన్ అల్లం వెల్లుల్లి పేస్ట్ రెండు టీస్పూన్ల కారం రుచికి సరిపడా ఉప్పు అర టీస్పూన్ పసుపు ఒక టీస్పూన్ ధనియాల పొడి అర టీస్పూన్ జీలకర్ర పొడి పావు టీస్పూన్ గరం మసాలా కొత్తిమీర ఒక కప్పు నీరు చికెన్ పప్పు తయారీ విధానం ముందుగా ఒక పాన్ తీసుకొని అందులో 50%ఎశ్రీ% నూనె పోసుకోవాలి. ఆ తరువాత అందులో అర టీస్పూన్ జీలకర్ర, అర టీస్పూన్ ఆవాలు వేసుకోవాలి. అవి చిటపటా అవుతుండగా సన్నగా తురుముకున్న ఉల్లియాపాయ ముక్కలను వేసుకోవాలి. వాటితో పాటు చీల్చి పెట్టుకున్న మూడు పచ్చిమిర్చి, కొన్ని కరివేపాకులు వేసుకొని వాటిని బాగా వేయించుకోవాలి. ఆ తరువాత అందులో ఒక టీస్పూన్ అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసుకొని పచ్చి వాసన పోయేవరకు వేయించుకోవాలి. ఆ తరువాత అందులో అరకిలో చికెన్ వేసుకొని ఆ చికెన్ నీళు వదిలేసేంత వరకు కలుపుకోవాలి. చికెన్ కొంచెం ఉడికిన తరువాత సన్నగా కట్ చేసుకున్న టమాటోలు, రెండు టీస్పూన్ల కారం, రుచికి సరిపడా ఉప్పు, ఒక టీస్పూన్ ధనియాల పొడి, అర టీస్పూన్ జీలకర్ర పొడి, పావు టీస్పూన్ గరం మసాలా వేసుకోవాలి. ఆ తరువాత ఆ మసాలా మొత్తం చికెన్‌కు పట్టుకునే విధంగా బాగా కలుపుకోవాలి. ఇలా కలుపుకున్న తరువాత చికెన్‌లోని నూనె పైకి తెర్లిన తరువాత అందులో ముందుగా ఉడకపెట్టుకున్న కందిపప్పు వేసుకోవాలి. అలాగే ఒక కప్పు నీరు కూడా వేసుకోవాలి. మొత్తం ఓసారి కలుపుకోవాలి. అనంతరం వాటిని ఒక పది నిమిషాల పాటు ఉడికించుకొని అందులో కొత్తిమీర చల్లుకుని దించుకుంటే ఎంతో రుచికరమైన టేస్టీ, టేస్టీ చికెన్ పప్పు సిద్ధమైనట్లే. దీని రుచి మాత్రం అద్భుతంగా ఉంటుంది. ఒక్కసారి తింటే జీవితంలో మళ్ళీ పప్పు జోలికి వెళ్ళరు.

## వాలంటైన్స్ డే స్పెషల్ రెసిపి.. రెడ్ వెల్వెట్ కప్ కేకు



ప్రపంచంలోని చాలా దేశాల్లో ఫిబ్రవరి 14ని వాలంటైన్స్ డేగా జరుపుకుంటారు. వాలంటైన్స్‌డే రోజున మీ ప్రియమైన వారికి ప్రత్యేకంగా ఏదైనా తినిపించాలనుకుంటే రెడ్ వెల్వెట్ కేక్ బెస్ట్ ఆప్షన్. రెడ్ వెల్వెట్ కప్‌కేక్ అనేది ఒక ప్రసిద్ధ డెజర్ట్,ఇది దాని ప్రత్యేకమైన ఎరుపు రంగు, రుచికి ప్రసిద్ధి చెందింది. తరచుగా వేడుకలు,ప్రత్యేక సందర్భాలలో తయారు చేయబడతాయి.రెడ్ వెల్వెట్ కప్‌కేక్‌లు రుచికరమైనవి మాత్రమే కాకుండా వాటిలో కొన్ని పోషక విలువలు కూడా ఉన్నాయి. వాలంటైన్స్ డే స్పెషల్‌గా ఎగ్‌లెస్ రెడ్ వెల్వెట్ కప్ కేకుని ఇంట్లోనే ఈజీగా ఎలా తయారు చేసుకోవచ్చో ఇక్కడ చూడండి.

ఎగ్ లెస్ రెడ్ వెల్వెట్ కప్ కేకు తయరీకి కావాల్సిన పదార్థాలు -పచ్చిపాలు- 120 -వెనిగర్- 1.5 టేబుల్ స్పూన్ -మైదా పిండి-160 గ్రాములు -కోకో పౌడర్-1 టేబుల్ స్పూన్ -బేకింగ్ సోడా-1/2 టేబుల్ స్పూన్ -బేకింగ్ పౌడర్-1/2 టేబుల్ స్పూన్ -రిఫైన్డ్ ఆయిల్-120 ఎంఎల్-పెరుగు-60 గ్రాములు -చక్కెర-150 గ్రాములు -రెడ్ జెల్ ఫుడ్ కలర్-1 టేబుల్ స్పూన్ -వెన్నిలా ఎక్స్ ట్రాక్ట్-1.5 టేబుల్ స్పూన్ -అన్ సాల్టెడ్ బటర్-115 గ్రాములు -పంచదార పౌడర్-240 గ్రాములు -క్రీమ్ చీజ్-225 గ్రాములు -వెన్నిలా ఎసెన్స్-కొంచెం -ఉప్పు-రుచికి తగినంత ఎగ్ లెస్ రెడ్ వెల్వెట్ కప్ కేకు తయరీ విధానం -ముందుగా పచ్చిపాలలో వెనిగర్ వేసి కలిపి 10 నిమిషాలు పక్కనపెట్టుకోండి. -తర్వాత ఒక బౌల్ మీద జాలి పెట్టి అందులో మైదా పిండి, కోకో పౌడర్, బేకింగ్ సోడా, బేకింగ్ పౌడర్, రుచికి సరిపడా ఉప్పు వేసి బాగా జల్లించి పక్కనపెట్టుకోవాలి. -తర్వాత మరో బౌల్ లో చిక్కనిపెరుగు, వెనిగర్ కలిపి ఉంచిన పాల మిశ్రమాన్ని, రిఫైన్డ్ ఆయిల్, చక్కెర, రెడ్ జెల్ ఫుడ్ కలర్, వెన్నిలా ఎక్స్ ట్రాక్ట్ వేసి కలపండి. చక్కెర పూర్తిగా కరిగేదాకా బీట్ చేయాలి. -ఇప్పుడు ముందుగా జల్లించి పక్కనపెట్టుకున్న పిండిని మూడు భాగాలుగా విభజించి అందులో ఒక భాగాన్ని ఇందులో వేసి బాగా కలపండి. -ఇప్పుడు కప్‌కేక్ లైనర్ ట్రే తీసుకొని 12 కప్ మఫిన్ టిన్ ను లైన్ చేయండి. -ఇప్పుడు కప్ కేకు లైనర్స్ లో రెడీ చేసిన పిండిని పూర్తిగా కాకుండా సగం సగం వరకు నింపండి. -తర్వాత ఓ టూత్ పిక్ తీసుకొని ఆ పిండిని కొంచెం కలబెట్టి తిప్పండి చాలు. -ఇప్పుడు ఓవెన్ లో ఈ ట్రేని ఉంచి 170 డిగ్రీల దగ్గర 20 నిమిషాల వరకు బేక్ చేసి తర్వాత బయటకు తీసి ఓ టూత్ పిక్ తో చెక్ చేయండి. పర్ఫెక్ట్ గా వస్తే ఈ ట్రేని బయటకు తీసి చల్లారనివ్వండి. -తర్వాత అన్ సాల్టెడ్ బటర్ లో పంచదార పొడి వేసి బాగా బీట్ చేసిన తర్వాత ఇందులోనే క్రీమ్ చీజ్ వేసి బీట్ చేయండి. ఇందులోనే కొంచెం వెన్నిలా ఎసెన్స్ కూడా వేసి బాగా బీట్ చేసి అరగంట పాటు దీన్ని ఫ్రిడ్జ్ లో పెట్టుకోండి.-తర్వాత చల్లారిన కప్ కేకుని ట్రే నుంచి బయటకు తీసి కేకు మీద ఫ్రిడ్జ్ లో ఉంచి మిశ్రమంతో మీకు నచ్చిన విధంగా డెకరేట్ చేసుకోండి. అంతే ఎగ్ లెస్ రెడ్ వెల్వెట్ కప్ కేకు రెడీ.

## చికెన్ రోస్ట్



మీకు నాన్ వెజ్ ఇష్టమైతే, చికెన్‌తో కొత్త వంటకాలను ప్రయత్నించడం ఇష్టం ఉంటే, ఈ అస్సామీ స్టైల్ రోస్టెడ్ చికెన్ రెసిపీ మీరు తప్పకుండా ట్రై చేయాలి. సాధారణ చికెన్ ఫ్రైతో పోలిస్తే ఇది ఎంతో రుచికరంగా ఉంటుంది. అలాగే చేసుకోవడం కూడా అత్యంత సులభం. కేవలం సాధారణమైన పద్ధతిలో చేసుకునే ఈ వంట ఎలా చేసుకోవాలి? దానికి కావాల్సిన పదార్థాలు ఏంటి? అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం.

రోస్టెడ్ చికెన్ రెసిపీకి కావాల్సిన పదార్థాలు చికెన్ – 500 గ్రాములు ఉప్పు – రుచికి సరిపడా పసుపు – 1స్పూను, కారం – 1 స్పూను, జీలకర్ర పొడి – 1 స్పూను, మిరియాల పొడి – 1 స్పూను, నిమ్మరసం – 3 స్పూను, నల్ల నువ్వులు –్వా కప్పు నూనె – 4 స్పూను, వెల్లుల్లి పేస్ట్ – 1 స్పూను, అల్లం పేస్ట్ – 2 స్పూను, ఉల్లిపాయ ముక్కలు – అరకప్పు

రోస్టెడ్ చికెన్ తయారీ విధానం ముందుగా చికెన్ ముక్కలను శుభ్రంగా కడిగి ఒక గిన్నెలో ఉంచాలి. అందులో ఉప్పు, పసుపు, కారం, జీలకర్ర పొడి, మిరియాల పొడి, నిమ్మరసం వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని 20 నిమిషాలు మెరినేట్ చేయాలి. ఆ తరువాత, ఒక పాన్ వేడి చేసి అందులో నల్ల నువ్వులను వేసి 1 నిమిషం వేయించాలి. వేయించిన నువ్వులు చల్లార్చి, మిక్సీ జార్‌లో వేసి నూనె, వెల్లుల్లి, అల్లం, పచ్చిమిర్చి, ఉల్లిపాయలు వేసి గ్రైండ్ చేసి పేస్ట్ గా చేసుకోవాలి. ఇప్పుడు ఈ పేస్టును పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు మెరినేట్ చేసిన చికెన్ నుంచి అదనపు నీటిని తీసి, ఇంతకు ముందు చేసుకున్న పేస్ట్‌ను చికెన్‌లో బాగా కలపాలి. తర్వాత, మరో 30 నిమిషాలు మెరినేట్ చేయాలి. ఈ మధ్యలో, మీ మైక్రోవేవ్ ఓవెన్‌ను 180 డిగ్రీలకు ప్రీహీట్ చేయండి. ప్రీహీట్ చేసిన ఓవెన్‌లో ట్రేలో చికెన్ ముక్కలను పెట్టి 30 నిమిషాలు ఉడికించాలి. 30 నిమిషాలు ఉడికాక.. చికెన్‌ను ఓవెన్ నుంచి తీసి వెంటనే నెయ్యి లేదా వెన్నతో పూయండి. అంతే రుచికరమైన అస్సామీ రోస్టెడ్ చికెన్ రెడీ.

## చుక్క ఆయిల్ అక్కర్లేదు..ఈ మంగళూరు రెసిపి జీవితంలో ఒక్కసారైనా తిని తీరాల్సిందే



కరోనా తర్వాత నుంచి అందరిలోనూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ విపరీతంగా పెరిగిపోయింది. ఈ క్రమంలో ఆయిల్ ఫుడ్ ని తగ్గించి ఆరోగ్యంగా ఉండే ఫుడ్ వైపు చాలామంది మొగ్గుచూపుతున్నారు. సాక్షాత్తూ మన ప్రధానమంత్రి నరేంద్రమోదీ కూడా ఆయిల్ వాడకం తగ్గించాలని పిలుపునిచ్చారు. అయితే చుక్క ఆయిల్ లేకుండా చేసే రెసిపిలు చాలానే ఉన్నాయి. అలాంటి వాటిల్లో నీరు దోశ ఒకటి. మంగళూరులో నీరు దోసె చాలా ఫేమస్. కర్ణాటకలో ఏ మూలకు వెళ్లిన అక్కడి రెస్టారెంట్లలో మంగళూరు స్పెషల్ నీర్ దోశ దొరుకుతుంది. దీనిని మీ ఇంట్లో కూడా ఫర్ఫెక్ట్ గా చేసుకోవాలంటే కొన్ని టిప్స్ పాటించాలి. మంగళూరు స్పెషల్ నీరు దొశ తయారీకి కావాల్సిన పదార్థాలు,తయారీ విధానం ఇక్కడ చూడండి.

నీరు దోశ తయారీకి కావాల్సిన పదార్థాలు -ఇడ్లీ బియ్యం లేదా రేషన్ బియ్యం -పచ్చి కొబ్బరి -ఉప్పు నీరు దోశ తయారీ విధానం -ముందుగా 1 కప్పు ఇడ్లీ బియ్యం లేదా రేషన్ బియ్యాన్ని శుభ్రంగా కడిగి నీళ్లలో వేసి కనీసం 6 గంటలు నానబెట్టండి. -తర్వాత నానిన బియ్యాన్ని కూడా రెండు సార్లు కడిగి తర్వాత దానిని మిక్సీ గిన్నెలో వేసి అందులోనే కొన్ని నీళ్లు, కొన్ని పచ్చి కొబ్బరిముక్కలు వేసి మెత్తటి పేస్ట్ లా చేసుకోవాలి.

– తర్వాత అందులో రుచికి సరిపడా ఉప్పు వేసి అవసరమనుకుంటే ఇంకొంచెం నీళ్లు కూడా పోసి బాగా పలుచగా పిండి కలుపుకోవాలి. -ఇప్పుడు స్టవ్ మీద ధోశ పెనం పెట్టి ఉల్లిపాయతో రుద్ది రవ్వ దోశ ఎలా వేసుకుంటామో ఆ విధంగా వేసుకోండి. అంతే నారుోశ రెడీ. -ఈ నీరు దోశని చికెన్ లేదా మటన్ కుర్మాతో గానీ లేదా మీకు నచ్చిన చట్నీతో తింటే టేస్ట్ యమా రుచిగా ఉంటుంది.






## 'ధురంధర్' విజయ ప్రస్థానం: తెరవెనుక సైన్యానికి రాయల్టీ ఏదీ?



ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద -ధురంధర్: ది రివెంజ్- సృష్టిస్తున్న బాక్సాఫీస్ ప్రభంజనం భారతీయ సినిమా గమనాన్ని మారుస్తోంది. ఈ భారీ విజయం నేపథ్యంలో చిత్ర కథానాయిక సారా అర్జున్ సోషల్ మీడియా వేదికగా షేర్ చేసిన భావోద్వేగపూరిత పోస్ట్ నెటిజన్ల మనసు గెలుచుకుంటోంది. సాధారణంగా ప్రేక్షకులు తెరపై కనిపించే నటీనటుల గ్లామర్‌ను మాత్రమే చూస్తారు.. కానీ ఈ సినిమా వెనుక ఉన్న వందలాది మంది టెక్నీషియన్ల శ్రమను నటి సారా అర్జున్ ప్రత్యేకంగా కొనియాడారు. దర్శకుడు ఆదిత్య ధర్‌ను మొదటిసారి కలిసినప్పుడే ఆయన భారతీయ సినిమాలో ఏదో ఒక అద్భుతం చేయబోతున్నారని తనకు అనిపించిందని.. ఈ -ధురంధర్- ఫ్రాంఛైజీతో అది నిజమైందని పేర్కొన్నారు. సినిమా షూటింగ్ సమయంలో ప్రతి చిన్న విషయంలో టీమ్ చూపిన శ్రద్ధ ప్రాజెక్ట్ విజన్ విషయలో ఉన్న స్పష్టత ఈ అసాధారణ విజయానికి పునాది అని చెప్పవచ్చు. లైట్ మెన్ల నుండి సౌండ్ ఇంజనీర్ల వరకు పేరు తెలియని ప్రతి ఒక్క గుర్తింపుకు నోచుకోని తెరవెనక హీరోల శ్రమను సారా ఈ విజయానికి అంకితం చేశారు. సినిమాటోగ్రఫీ, విజువల్ ఎఫెక్ట్స్ , స్టంట్ క్రూ, ప్రొడక్షన్ డిజైనర్లు అహోరాత్రులు పడిన కష్టాన్ని సారా తన నోట్‌లో విడమర్చి చెప్పారు. నటీనటులు కేవలం పోస్టర్లపై మాత్రమే కనిపిస్తారని.. కానీ సినిమాకు అసలైన వెన్నెముక సాంకేతిక నిపుణులేనని ప్రశంసించారు. ఈ పోస్ట్‌పై స్పందించిన నటి యామీ గౌతమ్ ధర్ కూడా సారాను --ప్రస్తుతంలోను, భవిష్యత్తును ఏలే నటి-- అని ప్రశంసించడం విశేషం. అయితే సారా ప్రశంసలు సరే కానీ.. ఒక సినిమా సాధించే భారీ ప్రాచుర్యం.. ఆర్థిక ప్రయోజనాలు సాంకేతిక నిపుణులకు ఏ మేరకు అందుతున్నాయనేది ఒక చర్చనీయాంశం. సామాన్య ప్రేక్షకులు సినిమాను కేవలం హీరో లేదా హీరోయిన్ ముఖచిత్రంగానే చూస్తారు కాబట్టి.. విజయం దక్కినప్పుడు వచ్చే క్రెడిట్ ఎక్కువగా నటీనటులకే వెళుతుంది. ఈ మధ్య కాలంలో సోషల్ మీడియా ప్రభావం వల్ల ఎడిటర్లు, సినిమాటోగ్రాఫర్ల గురించి కొంత చర్చ జరుగుతున్నా.. అది కేవలం ఒక వర్గానికి మాత్రమే పరిమితం అవుతోంది. నటీనటుల స్థాయిలో సాంకేతిక నిపుణులకు గుర్తింపు రావడానికి ఇంకా సమయం పట్టేలా ఉంది. ముఖ్యంగా భారతీయ సినీపరిశ్రమలో రచయితలకు కూడా గుర్తింపు పెరగాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆర్థిక కోణంలో చూస్తే.. తారలతో పోలిస్తే సాంకేతిక నిపుణుల పారితోషికాల విషయంలో తీవ్రమైన వ్యత్యాసాలు కనిపిస్తాయి. సినిమా బడ్జెట్‌లో సింహభాగం నటీనటులకే కేటాయించడం ఇటీవల చూస్తున్నాం. ఒక తెలుగు సినిమాకి సగం బడ్జెట్ కేవలం స్టార్ హీరోకే కేటాయించడం చూస్తున్నాం. పైగా వారు లాభాల్లో వాటాలు కూడా అందుకుంటారు. కానీ తెరవెనుక ఉండే పెద్ద టెక్నీషియన్లను మినహాయిస్తే.. ఇతర క్రాఫ్టులలో అధికంగా శ్రమించే లైట్ మెన్, సెట్ అసిస్టెంట్స్ వంటి కింది స్థాయి టెక్నీషియన్లకు కేవలం నిర్ణీత వేతనం మాత్రమే లభిస్తుంది. ధురంధర్ వంటి చిత్రం రూ. 1000 కోట్లు వసూలు చేసినా క్షేత్రస్థాయిలో చెమటోడ్చిన కార్మికుల ఆర్థిక స్థితిగతుల్లో చెప్పుకోదగ్గ మార్పు రాదు. ఈ అసమానతలు పరిశ్రమలోని శ్రమ విభజనలో ఉన్న లోపాలను ఎత్తిచూపుతున్నాయి. పరిశ్రమలో మార్పులు మొదలైన మాట వాస్తవమే. రాజమౌళి, ప్రశాంత్ నీల్, ఏ.ఆర్. రెహమాన్ వంటి దిగ్గజాల వల్ల అగ్రశ్రేణి సాంకేతిక నిపుణులకు ఇప్పుడు ఒక -బ్రాండ్ ఇమేజ్- వస్తోంది. కానీ ఈ గుర్తింపు కింది స్థాయి వరకు చేరాల్సి ఉంది. సినిమా విజయం సాధించినప్పుడు అది కేవలం కొద్దిమందికి మాత్రమే కాకుండా.. ప్రతి ఒక్క సాంకేతిక నిపుణుడికి గౌరవాన్ని, మెరుగైన పారితోషికాన్ని అందించినప్పుడే -ధురంధర్- వంటి చిత్రాలు సాధించిన విజయానికి నిజమైన అర్థం లభిస్తుంది.



## స్త్రీలకు అవమానం.. నోరా ఫతేహీపై మహిళా కమిషన్ సీరియస్!

సినిమా ప్రమోషన్ల కోసం వివాదాస్పద సాహిత్యం లేదా దృశ్యాలను విడుదల చేయడం అనేది నేడు ఒక బాధ్యతారాహిత్యమైన -పబ్లిసిటీ స్టంట్-గా మారుతోంది. సెన్సార్ బోర్డు (సీబీఎఫ్‌సి) నిబంధనలు ప్రధానంగా థియేటర్లలో ప్రదర్శించే వెర్షన్‌కే పరిమితం కావడంతో డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లలో విడుదలయ్యే ప్రమోషనల్ కంటెంట్‌ను నిర్మాతలు తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. ఈ గ్రే ఏరియాను అడ్డుకోవడానికి సెన్సార్ బోర్డు తన పరిధిని డిజిటల్ మాధ్యమాలకు కూడా విస్తరించాల్సిన అవసరం ఉందని విశ్లేషిస్తున్నారు. కేవలం కట్స్ చెప్పడమే కాదు.. నిబంధనలు ఉల్లంఘించే సంస్థలపై భారీ జరిమానాలు విధించడం ద్వారానే ఇటువంటి ధోరణులకు అడ్డుకట్ట వేయడం సాధ్యమవుతుంది. మహిళా కమిషన్ వంటి రాజ్యాంగబద్ధమైన సంస్థల జోక్యం ఇక్కడ అత్యంత కీలకం. సెన్సార్ బోర్డు కేవలం సాంకేతికపరమైన తనిఖీలు చేస్తే.. మహిళా కమిషన్ సమాజంలోని నైతిక విలువలు, మహిళల గౌరవానికి భంగం కలిగే ప్రతి సందర్భంలోనూ జవాబుదారీతనాన్ని డిమాండ్ చేస్తుంది. -కేడీ - ది డెవిల్- సినిమా విషయంలో నోరా ఫతేహి, సంజయ్ దత్ వంటి అగ్ర తారలను నేరుగా విచారణకు పిలవడం వల్ల సృజనాత్మకత పేరుతో అశ్లీలతను ప్రోత్సహించే మేకర్స్‌కు ఒక బలమైన హెచ్చరిక వెళ్లినట్టయింది. చట్టపరమైన చర్యల భయం ఉన్నప్పుడే బాధ్యతాయుతమైన సినిమా మేకింగ్ సాధ్యమవుతుంది. అయితే ఇటువంటి నియంత్రణలు -సృజనాత్మక స్వేచ్ఛ-ను దెబ్బతీస్తాయనే వాదన కూడా వినిపిస్తుంటుంది. కానీ స్వేచ్ఛ అనేది సామాజిక బాధ్యతతో కూడి ఉండాలి. కళాకారులు, దర్శకులు తాము చేసే పని సమాజంపై ముఖ్యంగా యువతపై ఎటువంటి ప్రభావం చూపుతుందో ఆలోచించాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం, సెన్సార్ బోర్డు సమన్వయంతో ఒక స్పష్టమైన -డిజిటల్ ప్రమోషన్ పాలసీ-ని తీసుకురావాల్సిఉందని విశ్లేషిస్తున్నారు. అప్పుడే సినిమా పబ్లిసిటీ అనేది వివాదాల చుట్టూ కాకుండా.. సినిమాలోని ప్రతిభ, కంటెంట్ చుట్టూ తిరుగుతుంది. నోరా ఫతేహి- సంజయ్ దత్‌పై మహిళా కమిషన్ సీరియస్: కన్నడ చిత్రం -కేడీ - ది డెవిల్-లో నోరా ఫతేహి, సంజయ్ దత్ నటించిన -సర్పే నిన్న సెరగా సర్పే- పాటపై తలెత్తిన వివాదం జాతీయ స్థాయికి చేరింది. ఈ పాటలోని అశ్లీల సాహిత్యం, అసభ్యకర దృశ్యాల పట్ల సామాజిక మాధ్యమాల్లో వ్యక్తమైన తీవ్ర నిరసనలను జాతీయ మహిళా కమిషన్ (ఎన్‌సిడబ్ల్యూ) సుమోటోగా స్వీకరించింది. సృజనాత్మకత పేరుతో మహిళల హుందాతనాన్ని దెబ్బతీయడం సహించరానిదని కమిషన్ చైర్‌పర్సన్ విజయ రహత్కర్ స్పష్టం చేస్తూ.. చిత్ర బృందానికి గట్టి హెచ్చరికలు జారీ చేశారు. ఇప్పటికే ఈ వివాదాస్పద గీతాన్ని యూట్యూబ్ నుండి తొలగించినా.. ఈ వ్యవహారంలో బాధ్యులపై కఠిన చర్యలకు కమిషన్ ఉపక్రమించింది. ఈ కేసుకు సంబంధించి జరిగిన తొలి విచారణకు చిత్ర దర్శకుడు ప్రేమ్, రచయిత రకీబ్ ఆలం, నిర్మాతలు హాజరై, సమాజంపై ఈ పాట ప్రతికూల ప్రభావం చూపిందని ఒప్పుకుంటూ లిఖితపూర్వక క్షమాపణలు తెలిపారు. అయితే నటి నోరా ఫతేహి ఈ విచారణకు గైర్హాజరు కావడంపై కమిషన్ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆమె తరఫున న్యాయవాది హాజరైనా లాయర్ ప్రాతినిధ్యాన్ని తిరస్కరిస్తూ ఏప్రిల్ 27న నోరా వ్యక్తిగతంగా కమిషన్ ముందుకు రావాలని తుది అవకాశం ఇచ్చింది. అలాగే నటుడు సంజయ్ దత్‌ను కూడా ఏప్రిల్ 8న ప్యానెల్ ముందు హాజరు కావాల్సిందిగా కమిషన్ ఆదేశించింది. కేవలం క్షమాపణలతో సరిపెట్టకుండా, ఈ వివాదం నేపథ్యంలో చిత్ర బృందానికి కమిషన్ కొన్ని కీలక బాధ్యతలను అప్పగించింది. ఒక మూడు నెలల పాటు మహిళా సాధికారతకు సంబంధించి వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టి.. ఆ నివేదికను కమిషన్‌కు సమర్పించాలని ఆదేశించింది. సినిమాల్లో గ్లామర్ పేరుతో అశ్లీలతను ప్రోత్సహించే ధోరణిని అరికట్టడానికి, కళాకారులు సమాజం విషయంలో జవాబుదారీతనంతో వ్యవహరించేలా చూడటానికి మహిళా కమిషన్ తీసుకున్న ఈ నిర్ణయం పరిశ్రమలో ఒక బలమైన సంకేతాన్ని పంపింది.

## సినిమాల నుంచీ రిటైర్మెంట్ తీసుకోబోతున్న త్రిష?



దక్షిణాది చిత్ర పరిశ్రమలో రెండు దశాబ్దాలుగా తనదైన ముద్ర వేసిన స్టార్ హీరోయిన్ త్రిష, త్వరలో సినిమాలకు స్వస్తి పలకనున్నారా? అంటే అవుననే అంటున్నాయి ఫిల్మ్ నగర్ వర్గాలు. గత కొన్ని రోజులుగా ఆమె రిటైర్మెంట్ గురించి సోషల్ మీడియాలో రకరకాల వార్తలు వస్తుండగా, తాజాగా ప్రముఖ నటుడు మరియు దర్శకుడు చిత్ర లక్ష్మణన్ చేసిన వ్యాఖ్యలు ఈ ప్రచారానికి మరింత బలాన్ని చేకూర్చాయి. త్రిష నిర్ణయం వెనుక అసలు కారణమేంటో అని అభిమానులు ఇప్పుడు తెగ ఆరా తీస్తున్నారు. యూట్యూబ్ వేదికగా ఒక నెటిజన్ అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ చిత్ర లక్ష్మణన్ సంచలన విషయాలు బయట పెట్టారు. త్రిష ఇకపై సినిమాల్లో కొనసాగాలని అనుకోవడం లేదని, తనకు వస్తున్న కొత్త అవకాశాలను కూడా ఆమె సున్నితంగా తిరస్కరిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. దీనిపై కొందరు నిర్మాతలని సంప్రదించగా వారు కూడా ఇదే విషయాన్ని ధ్రువీకరించినట్లు ఆయన తెలిపారు. సాధారణంగా ఇండస్ట్రీలో ఏదైనా విషయంపై పూర్తి క్లారిటీ ఉంటేనే చిత్ర లక్ష్మణన్ మాట్లాడతారని పేరు ఉండటంతో, ఈ వార్త ఇప్పుడు నెట్టింట హాట్ టాపిక్‌గా మారింది. ప్రస్తుతం త్రిష చేతిలో రెండు భారీ ప్రాజెక్టులు ఉన్నాయి. సూర్య హీరోగా ఆర్‌జే బాలాజీ దర్శకత్వంలో తెరకెక్కిన 'కరుప్పు' సినిమా షూటింగ్ పూర్తి చేసుకుని, మే 14న విడుదలకు సిద్ధంగా ఉంది. ఇక దీనితో పాటు మెగాస్టార్ చిరంజీవి సరసన ఆమె నటించిన సోషియో ఫాంటసీ చిత్రం 'విశ్వంభర' కూడా షూటింగ్ ముగించుకుంది. ఈ సినిమా జూలై 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక ఈ రెండు పెద్ద సినిమాలు విడుదలైన తర్వాతే ఆమె తన కెరీర్ విషయంలో ఏదైనా అధికారిక ప్రకటన చేసే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. నిజానికి త్రిష లాంటి సీనియర్ హీరోయిన్ రిటైర్మెంట్ తీసుకుంటున్నారన్న వార్త ఫ్యాన్స్‌కు మింగుడుపడటం లేదు. సెకండ్ ఇన్నింగ్స్‌లో కూడా వరుస విజయాలతో దూసుకుపోతున్న త్రిష, ఇలాంటి నిర్ణయం ఎందుకు తీసుకుంటున్నారా అని అందరూ చర్చించుకుంటున్నారు. అయితే ఈ వార్తలపై ఇప్పటివరకు త్రిష టీమ్ నుంచి కానీ, ఆమె నుంచి కానీ ఎలాంటి స్పందన రాలేదు. మరి ఈ వార్తల్లో ఎంతవరకు నిజముందో తెలియాలంటే త్రిష స్వయంగా క్లారిటీ ఇవ్వాలని కోరుకున్నారు. స్పందించిన త్రిష: అయితే ఈ రూమర్స్ పై త్రిష స్పందించింది. ముఖ్యంగా తాను సినిమాలకు గుడ్ బై చెప్పబోతున్నాను అంటూ వస్తున్న వార్తలపై ఆమె స్పందిస్తూ.." నేను సినిమాలకు దూరం కాబోతున్నానట.. ఇక ఇలాంటి రూమర్లు స్ప్రెడ్ చేయడం తగదు.. ఇంకా ఏమైనా ఉంటే ఆ రూమర్లన్నింటినీ ఈరోజుతో ఆపేయండి " అంటూ తనదైన శైలిలో కౌంటర్ ఇచ్చింది త్రిష.



## ఎంతైనా మెగా ఫ్యామిలీ కదా...! అనీల్ రావిపూడి పంచ్!!

ప్రస్తుతం టాలీవుడ్‌లో చిన్న చిత్రాలు కూడా బాక్సాఫీస్ వద్ద సత్తా చాటుతున్నాయి. ఈ క్రమంలో -రాకాస- చిత్రం సాధించిన విజయాన్ని పురస్కరించుకుని నిర్వహించిన సమ్మర్ బ్లాక్‌బస్టర్ ఈవెంట్‌లో స్టార్ డైరెక్టర్ అనిల్ రావిపూడి ముఖ్య అతిథిగా విచ్చేసి సందడి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మెగా ఫ్యామిలీతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు.

Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma